VISALAANDHRA VIJAYAWADA, PHONE : NO : 576

6 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. A-193

700591

విశాలాంధ్ర

సంపుటి 9] విజయవాడ * 8 ఏప్రిల్ 1960 * శుక్రవారం [సంచిక 11

గోవ్ట్ కుస్తీ పోటీలు
10-4-60 ఆదివారం మొదలు ప్రతివారంలోనూ
(విజయవాడ స్టేడియంలో)
యాదగిరి పహిల్వాన్ × రామ్ పహిల్వాన్
ఆర్జున్‌పహిల్వాన్ × దేవి పహిల్వాన్
సాంమ్ పహిల్వాన్ × కిషన్ పహిల్వాన్
కేమవంద్ పహిల్వాన్ × నక్యన్నారాయణ పహిల్వాన్
రేట్లు: 2-50: 1-50: 0-75 న.పై ఆర్గనైజరు: K. V. రమణ

'స్వాతంత్ర్యంకోసం పోరాడే దేశాలకు సహాయం చేయడం మనవిధి'

—నాజర్

బెంగళూరు, ఏప్రిల్ 7

"స్వాతంత్ర్యంకోసం ప్రస్తుతం పోరాడుతున్న దేశాలకు సహాయం చేయడం మన విశ్వవ్యాప్త ధర్మం" అని విశ్వ ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడిక్కడ అన్నారు. నాజర్ బెంగళూరు కార్పొరేషన్ ఇచ్చిన సన్మానపత్రానికి సమాధానం చెప్తూ, కాండంగు మహాసభ ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యతను గురించి ఉద్ఘాటించిన విషయాన్ని గుర్తుకు తెచ్చారు.

అమ్మకంపన్ను కు బదులుగా కొన్ని వస్తువులపైసుంకాలవిధింపు

మెజారిటీ రాష్ట్రాలు అంగీకరించాయని లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీమొరార్జీ ప్రకటన

అమ్మకం పన్నును రద్దుచేస్తే పన్నుల ఎగవేత బెడద వుండదని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

అమ్మకంపన్నును రద్దుచేసి దాని స్థానే కొన్ని వస్తువులపై అదనపు ఎక్సైజు సుంకం విధించాలన్న ప్రతిపాదనను మెజారిటీ రాష్ట్రాలు అంగీకరించాయని, నేడు లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తెలియజేశారు.

అయితే ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నవారు కొద్దిమంది మాత్రమేనని ఆయన అన్నారు.

ఈ అమ్మకం పన్నును రద్దుచేయాలన్న ప్రతిపాదనపై రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలు ఎలా వున్నాయని శ్రీ రతి కేణు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ మొరార్జీ ఈ విషయాలను తెలిపారు.

అంతకుముందు శ్రీ మొరార్జీ దేశాయి మాట్లాడుతూ అమ్మకం పన్న తీసివేసి దానిస్థానే కొన్ని ఎంపికలపై అదనపు సుంకాలు విధించే ప్రతిపాదన గురించి ఒక ఉపసంఘం పరిశీలించుతూ వున్నదన్నారు. ఆ ఉపసంఘం నివేదిక ఇంకా తయారుకాలేదు. ఏయేవస్తువులపై ఉపరపు సుంకాన్ని విధించాలో కేంద్రం రాష్ట్రాలతో సంప్రదించి నిర్ణయిస్తుందని శ్రీ మొరార్జీ చెప్పారు.

ఈ సుంకం పన్నుకు బదులు ఎన్నైనా సుంకాలను చెల్లించేందుకే హేమ్య ప్రజలు అనుకూలురని, అయితే, రాష్ట్రాలు అంగీకరించినా లేకపోయినా అమ్మకం పన్ను కు బదులు సుంకాలను విధించడం సాధ్యంకాదని ఆర్థికమంత్రి వివరించారు.

శ్రీ రామకృష్ణారావు స్వతంత్ర: పన్నుల ఎగవేతపై ఈ ప్రతిపాదన ప్రభావం ఎలా వుంటుందని?

శ్రీ దేశాయి: పన్నుల ఎగవేత అంటూ ఇంత వుండదు

కేంద్ర పునరావాస మంత్రికి ఉద్వాసనా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

కేంద్ర పునరావాస మంత్రిత్వశాఖ నుంచి తనను మళ్ళీశాఖకు బదిలీ చేయవలసిందిగా అభ్యర్థిస్తూ ఆ శాఖ కార్యదర్శి శ్రీ ధర్మవీర, ఐ. సి. యస్ జాబు వ్రాసినట్లు ఇక్కడ కొలు స్తోంది. కేంద్రమంత్రి శ్రీ ఖన్నా, దండకారణ్యంలోనిశరణార్థుల పునరావాస సమస్యను మొత్తంగా పరిశీలించకుండా, తరుచుతలెత్తే పద్ధతిలో చూస్తుండటంవల్ల పని దెబ్బతింటుందని అధికారి తెలియజేసినట్లు వార్తలు వస్తున్నాయి.

దండకారణ్యనిర్మాణ ప్రధానాధికారి శ్రీ క్లైప్టర్ నియుక్తి రద్దుచేయాలని ఇటీవల ఆయన కార్యదర్శిని శ్రీ ధర్మవీర, ఐ. సి. యస్ జాబు వ్రాసినట్లు ఇక్కడ తెలుస్తోంది. కేంద్రమంత్రి శ్రీ ఖన్నా, దండకారణ్యంలోనిశరణార్థుల పునరావాస సమస్యను మొత్తంగా పరిశీలించకుండా, తరుచుతలెత్తే పద్ధతిలో చూస్తుండటంవల్ల పని దెబ్బతింటుందని అధికారి తెలియజేసినట్లు వార్తలు వస్తున్నాయి.

ప్ర.సో. పార్టీ చైనా వ్యతిరేక నినాదాలు

థానె, ఏప్రిల్ 6

"చౌ-ఎన్-లై వెనక్కు వెళ్ళిపో", "కమ్యూనిస్టు చైనా దురాక్రమణ దారు బుద్ధి సంప్రదింపులజరపరాదు" అనే నినాదాలతో ప్రజాసోషలిస్టు పార్టీ కార్యకర్తలు నేడు ఊరేగింపు జరిపారు.

మధ్యాహ్నం ప్రజాసోషలిస్టు పార్టీ కార్యాలయంలో సభ జరుగుతుండగా ఈ ఊరేగింపు జగిసి. తమిళనాడు ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ చిన్నాదొరై ప్రభుత్వాన్ని ముగిస్తూ చేసిన ప్రకటనలో తరు పార్టీవారు చైనాపట్ల నిగుపర తెలియజేసినట్లు ఏప్రిల్ 17 న బహిరంగసభలు, ప్రదర్శనలు జరుపుతారని వెల్లడించారు.

బీహారీలాల్ మరణానికి సానుభూతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాజ్యసభ సభ్యులైన శ్రీ కైలాస బీహారీలాల్ మరణానికి నేడు రాజ్యసభ తన సానుభూతి సంతాపాలను తెలియజేసింది. ఒక నిమిషంపాటు సభ్యులంతా మౌనంగా లేచి నిలబడ్డారు.

బోధన్‌లో న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీ

నెలకొల్పే విషయమై పది రోజులలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం సంభవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఆంధ్రలోని బోధన్‌లో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ నెలకొల్పే విషయంలో తుది నిర్ణయాన్ని వచ్చే ఎనిమిది, పది రోజుల్లో భారత్రప్రభుత్వం తీసుకోగలదని నేడు రాజ్యసభలో పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా తెలియజేశారు.

చార్టర్ కాజబహదూర్ గౌడ్ (కమ్యూనిస్టు - ఆంధ్ర) అడిగిన ప్రశ్నకు సమాధానంగానే మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.

ఈ విషయమై కేంద్రం ఆంధ్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ వున్నదనీ, తుది అభిప్రాయాన్ని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తుందని ఆయన అన్నారు.

బోధన్‌లో నెలకొల్పే న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీలో న్యూస్ ప్రింటును చెఱుకు పిప్పిని ఆధారం చేసుకొని తయారు చేస్తారు

మంత్రి శ్రీ మనూభాయి షా ఇంకా ఇలా తెలిపారు:

పల్చిరుజర్మరీ నిపుణుడి కలతో సంప్రదించి ఏదేల టన్నుల చెఱుకు పిప్పిని పల్చిరుజర్మరీకి, ఆపైన టన్నుల పిప్పిని పరీక్షణార్థం పంపించడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఆరేడు కోట్ల రూపాయల భారాన్ని కొద్దించేటట్లుగా అంత సులభంగా నిర్ణయం తీసుకోవడం సాధ్యంకాదని మంత్రి చెప్పారు.

అస్సాంలో నెహ్రూ పర్యటన

గౌహతి, ఏప్రిల్ 6

అస్సాంలో ప్రధాని నెహ్రూ ఏప్రిల్ 15 నుండి రెండు రోజులు పర్యటిస్తారు.

ఈ సందర్భంలో ఆయన తేజ్‌పూర్‌లో ఒక సైనిక కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. అస్సాం ప్రదేశ్ యువజన కాంగ్రెసు వార్షిక మహాసభను ప్రారంభిస్తారు. టిన్సుకియా జిల్లాలోని తిరుపులను సందర్శిస్తారు.

భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలపై పశ్చిమ రాష్ట్రాల ధోరణి

జెనీవా, ఏప్రిల్ 6

ఉమ్మడి పరిశోధనల పథకాల్లో పరిమిత సంఖ్యలో భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాలు అవసరమని అమెరికా, బ్రిటిష్ ప్రతినిధులు నేడు సోవియట్ ప్రతినిధి జారాప్కిన్ అన్నారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధం గురించి తాజాగా నేడు జరిగిన సంప్రతింపులు కొంతకాలంగా జెనీవాలో సంప్రతింపులు జరుపుతూన్న విషయం పాఠకులకు తెలిసినదే.

పరిశోధన విషయంలో సాంప్రదాయక సాధనాలకూ, రహస్య నిరీక్షణ పద్ధతులకూ మాత్రమే పరిమితం కావాలన్నది సోవియట్ ప్రతినిధి వాదన.

అయితే చిన్న చిన్న భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను కొంతకాలం వరకు నిషేధించాలని సోవియట్ జెనీవా సూచనకు పశ్చిమరాజ్యాలు చెందూ, కొన్ని మరుతులమీద నయినా అంగీకరించిన విషయంపాఠకులకు తెలిసినదే.

ఈ కాన్ఫరెన్సు నిలుపుదల గడువు తుది, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికలో పొందుపరచకూడదని అమెరికా ప్రతినిధి జేమ్స్‌వాడ్స్‌వర్త్ నేటి సమావేశంలో అన్నారు

ఈ నిలుపుదల గడువు పూర్తియిన తరువాత తమ ఇష్టంవచ్చిన పైపరిని అవలంబించే హక్కు బ్రిటన్, అమెరికాలకు ఉండబోదనికూడా అయన అన్నారు.

ఆంధ్రనుండి బియ్యం దొంగరవాణా

అరికట్టడానికై ప్రభుత్వంచే ప్రత్యేక అధికారుల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఆంధ్ర ప్రదేశ్ - బొంబాయి సరిహద్దు మీదుగా రాష్ట్రంనుండి బియ్యం బొంబాయి, దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలకు దొంగతనంగా రవాణా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం 16 మందిని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లను, 16 మంది కానిస్టేబిళ్ళను నియమించాలని నిర్ణయించింది.

ఆంధ్ర - బొంబాయి సరిహద్దుపై అక్కడక్కడ 8 చెక్‌పోస్టులు ఏర్పరచి, అక్కడ తనిఖీ చేసి బియ్యం దిని నిలుపుదల చేస్తారు. ఈ 8 చెక్‌పోస్టులకూ కావలసిన సిబ్బందిని నియమించడానికి ప్రభుత్వం 16 మంది పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లను, 16 మంది కానిస్టేబిళ్ళను నియమించాలని నిర్ణయించింది.

ఆంధ్ర - బొంబాయి సరిహద్దులపై 8 చెక్‌పోస్టులను, 16 మంది కానిస్టేబిళ్ళను అవసరంగా మంజూరుచేసి, సరిహద్దులపై 8 చెక్‌పోస్టులను స్థాపించాలని నిర్ణయించింది. పీటిలో కాళేశ్వరం నిజామాబాదుజిల్లాలోను, రాయదుర్గం అదిలాబాదు జిల్లాలోను, రెండు శ్రీకాకుళం జిల్లాలోను స్థాపించబడుతాయి.

చిలిపిచేష్టలవల్ల దుర్మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 6

తినుబండారాలు దొంగిలించడానికి ప్రయత్నించిన ఒక పుర్రవాడు నిన్న నిర్దయుడై దుర్మరణం చెందాడు.

ఈ కుర్రవాడి పేరు శంకర్. వయస్సు 9 సంవత్సరాలు. ఇతను, తన మిత్రుడూ కలసి నిన్న మధ్యాహ్నం బజారులో వెళ్తున్న ఒక బండిలోనుండి బెల్లపు గుగ్గిలను దొంగిలించారు. ఇది గమనించిన బండివాడు కుర్రవాళ్ళని తరిమాడు. ఈ తరిమే ప్రయత్నంలో కంగారుపడిన కుర్రవాళ్ళిద్దరూ పారిపోవడానికి ప్రయత్నించారు. దురదృష్టవశాత్తు శంకర్ అనే కుర్రవాడు ఆటోరిక్షాపై పడ్డాడు. ఒక మోటారు కారుక్రింద పడి చనిపోయాడు. తర్వాత కుర్రవాడి గుర్తింపే దేహాన్ని తెలిపడ్రుటకు ఆస్పత్రిలో ఉంచారు.

శాసనాలను తృణీకరించే ధోరణి

అరికట్టాలని కలెక్టర్ల సమావేశంలో గవర్నర్

(విశాలాంధ్ర విశేషరి)

హైద్రాబాద్, ఏప్రిల్ 7

చట్టాలపట్లగౌరవం తగ్గిపోతున్న సూచనలు రాష్ట్రంలో కనిపిస్తున్నవనీ, ఈధోరణిని వెంటనే అరికట్టవలసిన అవసరమున్నదనీ ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడు జిల్లాకలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

సమావేశం రేటి పాయింట్రం జూబిలీ హాల్లో ప్రారంభమయింది.

శ్రీ సచార్ తన ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

"కొన్నేజిల్లాలలో కొంతమంది జిల్లా కలెక్టర్లను తృణీకరించి, ఆ అధికారి ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది చట్టాలపట్ల, ప్రభుత్వాధికారంపట్ల ప్రజలకు గల గౌరవాన్ని మంట కలపటమే.

ప్రజాస్వామ్య విశిష్టత ఏమిటంటే శాసనం అమల్లోఉండనీయంగా అసలు జరగడమే. అధికారి ఏ మోతాదులో శాసన గౌరవాన్ని నిలబెట్టి, దాన్ని నిర్మొహంగా, నిష్పక్షపాతంగా అమలు జరుగలంగుతాడో ఆ మోతాదులో ప్రజలు శాసనాలంటే గౌరవభావం కనిపిస్తాయి. శాసనమేదీ రాజులకు రాణా పేటిసబోయింవల్లకే దుష్పలాలు బలవంతులు దౌష్ట్యాన్ని ఎదుర్కొవకపోవు కాని శాసనమని, దాన్ని అమలుజరిపే వాని బలంపై ఆధారపడివుంది.

పాంథిక వ్యవస్థ సుస్థిరంగా వుండాలనే దృష్టితో కలెక్టర్లు చట్టాలను నిష్పక్షపాతంగా అమలు జరిపాలి. ప్రభుత్వాయూ, పాంథిక స్థిరత్వమూ ఇంచుమించు ఒకటే అంశం, ప్రభుత్వాల సుస్థిరత, పంచవర్ష ప్రణాళికలను జయప్రదంగా అమలు జరపడంపై ఆధారపడి వుంది.

శాసనం అమల్లోవుండకూడా, అది ఉల్లంఘింపబడ్డం వుంచే అంతర్నష్ట ప్రమాదకరమయిన అపహాస్యభావమయినదీ వేరొకటిలేదు. అది వాగరిక సమాజ పురోదయానే తొలిచివేస్తుంది.

కలెక్టర్లు వారి క్రింది ఉద్యోగులతోను, ప్రజలతోను వ్యవహరించే విషయంలో, సాధ్యమైనంత ఓర్పుతో, సానుభూతితో నడచుకోవాలి. కాని అదే సమయంలో దృఢబుద్ధిలిగికూడావుండాలి.

లక్షలాది ప్రజలు తినడానికి తిండి, కట్టడానికి బట్టలేని పరిస్థితులలో వారు స్వాతంత్ర్యం తమ జన్మ హక్కుగా భావించి అనుభవించేందుకు అనుగుణమైన సాంఘికపరిస్థితులను సృష్టించే బాధ్యత ఈరోజు కలెక్టర్లపైవుంది. వారు ఒక పవిత్రధర్మం నెరవేర్చుతున్నట్లుగా తమ ఉద్యోగధర్మాన్ని నిర్వర్తించాలి.

ప్రధాన మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలిసిన సమాచారానికి ఆధారముంటా మనదేశంలోని, ఇతర దేశాల్లోని పత్రికావార్తలకన్న తెలిపాయి. భారతదేశానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో దౌత్యసంబంధాలు లేకపోవటాన్ని అక్కడివారి పరిస్థితిని అధికారులు, అనధికారులు, కలెక్టరు అధికారాన్ని కృతీకరించేవిధంగా వ్యవహరించకూడదు ఇలా చేయటానికి వీలుగా కొన్నవారిని ప్రోత్సహించడం పరికాదు. తిమ్మిని ఇరుకు వదెట్టి, తమ ప్రాధాన్యతను తగ్గించేందుకు ఎవరో ప్రయత్నాలను కలెక్టర్లు చీఫ్ సెక్రటరీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనిరావాలని కోరుతున్నాను" అని ముగించారు శ్రీ సచార్.

పాకిస్తాన్ సరిహద్దులో ఘర్షణలు

అగర్తాలా, ఏప్రిల్ 6

సోనమురా సబ్‌డివిజన్ అడవిలో ప్రకటించి, విలువైన చెట్లను నరుకుతున్న పాకిస్తానీయులపై భారత సరిహద్దు పోలీసుదళం కాల్పులుజరిపిందని. ఇక్కడికి వార్త అందింది.

కాల్పులు జరపడానికి ముసుపు తరు భూభాగంలో ప్రవేశించరాదని పోలీసులు అనేకసారులు హెచ్చరిక్ చేశారనీ, కాని, పాకిస్తాన్ వారు వీటిని పెడచెవిని పెట్టిగాలుపల్ల పోలీసుల కాల్పులకు పిచ్చిందనీ తెలుస్తున్నది.

అంతకుముందు గస్తీదళానికి, పాకిస్తాన్ వారికి మధ్యభూభాగంలో ఘర్షణ జరిగిందనీ, అందులో ఒకరు చనిపోయారనీ అంటున్నారు. కాని ఈ వార్త ఇంకా ధృవపడలేదు.

ఆఫ్రికాలో "గుర్తు కార్డుల" చట్టం

భారతీయులకు వర్తింప జేయలేదని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

దక్షిణాఫ్రికాలో అమలు జరుపుతున్న "గుర్తుకార్డుల" చట్టం అక్కడున్న భారతీయులకు వర్తింపజేసే ఉద్దేశం లేదని, అయితే అటువంటి చర్యకు దిగకుండా ఉండేందుకు అనుగుణమైన సాంఘికపరిస్థితులను సృష్టించే బాధ్యత ఈరోజు కలెక్టర్లపైవుందని. వారు ఒక పవిత్రధర్మం నెరవేర్చుతున్నట్లుగా తమ ఉద్యోగధర్మాన్ని నిర్వర్తించాలి.

ప్రధాన మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వానికి తెలిసిన సమాచారానికి ఆధారముంటా మనదేశంలోని, ఇతర దేశాల్లోని పత్రికావార్తలకన్న తెలిపాయి. భారతదేశానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో దౌత్యసంబంధాలు లేకపోవటాన్ని అక్కడివారి పరిస్థితిని అధికారులు, అనధికారులు, కలెక్టరు అధికారాన్ని కృతీకరించేవిధంగా వ్యవహరించకూడదు ఇలా చేయటానికి వీలుగా కొన్నవారిని ప్రోత్సహించడం పరికాదు. తిమ్మిని ఇరుకు వదెట్టి, తమ ప్రాధాన్యతను తగ్గించేందుకు ఎవరో ప్రయత్నాలను కలెక్టర్లు చీఫ్ సెక్రటరీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనిరావాలని కోరుతున్నాను" అని ముగించారు శ్రీ సచార్.

ఉక్కుపోత కంపెనీ: ఆంధ్రప్రభుత్వ వాటా

రు 10 లక్షలు పెట్టడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, ఏప్రిల్ 6

రు. 80 లక్షల పెట్టుబడితో హైద్రాబాద్‌లో నిర్మింపబోతున్న రివల్సింగ్ ఫోర్జి కంపెనీలో (ఉక్కుపోత కర్మాగారం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 10 లక్షల మేరకు "సమానాటా" పద్ధతిపై పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించింది.

ఈ ఉక్కు పోత కర్మాగారాన్ని ప్రయివేటు రంగంలో నెలకొల్పబోతున్నారు. దీనిని హైద్రాబాద్‌లోని పారిశ్రామిక కేంద్రంలో నెలకొల్పుతారు.

ఈ కర్మాగార నిర్మాణానికిగాను వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ ఫోర్జ్ కార్పొరేషన్ రు 75 లక్షలు అప్పు యిచ్చింది.

ట్రక్కులు, ఇంటర్నల్ కంబస్టన్ యింజన్లు, మోటార్లు, రైల్వే పాపర్లు, తదితర అవసరాల యింజనీరింగ్ పరికరాలను ఉత్పత్తిచేసే పరిశ్రమలకు ఈ కర్మాగారం ఉపయోగపడుతుంది.

కర్మాగార పనిముట్లు తదితర యంత్ర భాగాలను అమ్మడానికి అమెరికాలో ఓడల కొన్నించారు.

ఈ కంపెనీలో ఆంధ్ర ప్రభుత్వం తరుపున ఇద్దరు డైరెక్టర్లు వుంటారు. వీరుగాక దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పారిశ్రామిక వేత్తలనుండి మరో ఎనిమిదిమంది డైరెక్టర్లు వుంటారు. వారిలో ప్రొఫెషనల్ డైరెక్టరుగా శ్రీ యస్. ఎమ్ హుస్సేన్ వుంటారు.

డైరెక్టర్లబోర్డు అధ్యక్షులుగా శ్రీ నవాబ్ జైకిష్ యార్జింగ్ బహదూర్ వుంటారు.

నెహ్రూ ప్రధానిపదవినుండి వైదొలగాలి

జయప్రకాశ్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ప్రధానమంత్రి పదవినుండి శ్రీ నెహ్రూ వైదొలగాలన్న తన వాంఛను శ్రీ జయప్రకాశ్ నారాయణ పునరుద్ఘాటించారు

ప్రధానమంత్రి పదవిని వదలి ఆయన ప్రజలసద్దుబాటికి వారిని మేల్కొలపాలన్నారు నేడు ప్రభుత్వ యంత్రాంగం, కాంగ్రెసుపార్టీలు ప్రజలను మేల్కొల్పడంలో విఫలమైనాయనీ, అందువలన అందుకు శ్రీ నెహ్రూయే పూనుకోవడం అవసరమని ఆయన అన్నారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రధాన సంపాదకుడు వ్రాసిన "ఫిటీ ఫాల్ట్ లేటర్" అన్న పుస్తకాన్ని పరిచయం చేసేందుకు ఏర్పాటు చేసిన సభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ పై అభిప్రాయాలను తెలిబుచ్చారు.

కైస్తవుల్లో వివాహం-విడాకులు

లా కమిషన్ విపేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కైస్తవుల వివాహం, విడాకులకు సంబంధించిన చట్టాన్ని మార్చే విషయంలో లా కమిషన్ తన నిర్ణయాలకు తుదిమెరుగులను దిద్దుతున్నదని నేడు రాజ్యసభలో శ్రీ రా ము సాహై అడిగిన ప్రశ్నకు న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. యమ్ భాజపనవాస్ తెలియజేశారు.

లా కమిషన్ తన ముసాయిదా నివేదికను అందుకు సంబంధించిన వ్యక్తులకు, సంస్థలకు అభిప్రాయ సేకరణకోసం పంపించింది ఆ తరువాత పర్యటించి సాక్ష్యాలనుకూడా సేకరించింది. వీటన్నింటిని ఆధారంచేసుకొని వీపప్పుడు తన నిర్ణయాలకు తుదిమెరుగులు దిద్దుతోంది.

తెలిగ్రాముల ఆపివేతపై లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

కలకత్తాలోని స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘంకార్యదర్శి ఒరిస్సాకు పంపించిన తెలిగ్రామ్‌లను కటక్‌లో మార్చి 4, 7, 8, 17 తేదీల్లో ఆపివేశారని నేడు లోక్‌సభలో శ్రీ ఆర్. కె. భాండ్లిర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా రవాణా కమ్యూనికేషన్ల సహాయమంత్రి డాక్టర్ సుబ్బరాయన్ తెలియజేశారు.

ద. ఆఫ్రికా ఘటనలు: సింహళం ఖండన

కొలంబో, ఏప్రిల్ 6

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాత్యహంకార విధానాలను సింహళం గట్టిగా ఖండిస్తోందని సింహళ ప్రధాని మిస్ బండారునాయకే నేడు పార్లమెంటులో చెప్పారు.

ఒక హయిదా తీర్మానంపై చర్చ సందర్భంలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె ఈ విషయం చెప్పారు.

EMPLOYMENT FOR S.S.L.C's.

యస్. యస్. యల్. సి (పరీక్షకు కూర్చున్నా, లేక తప్పినా, ప్యాయినా) టెక్నికల్ ట్రయినింగ్ యివ్వబడును 8 నెలల లేక సంవత్సరం కోర్సులోనైనా చేరవచ్చును. హైద్రాబాదు, మద్రాసు, మదురలలో శిక్షణ యివ్వబడును. శిక్షణ విడవ ప్రభుత్వంచే గుర్తింపబడిన లేక పరిశ్రమ చేయబడుచున్న పరిశ్రమలలో విద్యార్థులందరకు ఉద్యోగము గ్యారంటీ. మీరు యింట్లోనే ఆరవం లేక తెలుగులో ప్రాస్పెక్టస్, దరఖాస్తుపారములు కావలయునన్న రు. 1-50 మనియార్డరు యీక్రింది వారికి పంపుతూ కూపన్‌లో మీ అడ్రస్ స్పష్టంగా వ్రాయవలెను.

The Institute (D-6) of Industrial Technology,
Chintadripet, Madras-2

కార్వారినామ సంవత్సర
చైత్ర శుద్ధ ద్వాదశి తె. 8-45
మఘ మ. 8-25

విశాలాంధ్ర

శుక్రవారం 8-4-1960

"ఎల్లకి ఎల్లి సున్నాకు సున్న"

ఎట్టకేలకు మద్రాసు ప్రభుత్వం కూడా ఒక భూగరిష్ఠ పరిమితి బిల్లును ప్రకటించింది. కాని యీ బిల్లును తయారు చేయటానికి తీసుకున్న కాల వ్యవధిని గమనించినా, దీన్ని గురించి జరిగిన ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకున్నా "కొండను తవ్వి ఎలుకను బట్టిన" కథగా వుంది ఫలితం.

పేరుకు యిది గరిష్ఠపరిమితి బిల్లు. కాని దాంట్లో పరిమితుల కంటే సడలింపులు చాస్తి. బిగింపుల కంటే సడలింపులు యెక్కువ.

ఆయిదుగురు గల కుటుంబానికి 30 స్టాండర్డ్ ఎకరాలు – అంటే మంచి మాగాణి 30 ఎకరాలతో ప్రారంభమై మెట్ట 120 యకరాలవరకు – వరిమితిగా వుంటుంది. అయిదుగురు కంటే యెక్కువమంది సభ్యులుంటే అదనపు సభ్యుడికి అయిదెకరాల చొప్పున అదనంగా వదలవచ్చు. ఎందరు సభ్యులున్నా 60 స్టాండర్డ్ యకరాలకు కుటుంబ కీమతం దాట కూడదు. ఇదీ స్థూలంగా పైకి కనపడుతున్న వరిమితి. ఆక్కడికి అదే ఎక్కువగా వుండగా, అదనంగా ఏర్పరచిన మినహాయింపులు గరిష్ఠ వరిమితి సంస్కరణనుండి తప్పుకోవాలనే ఉద్దేశ్యంతో భూములు అమ్మినా, పంచుకున్నా, దానినా అవి చెల్లవని చెప్పేందుకు ఏ క్లాజూ బిల్లుగోలేదు. బిల్లు ప్రకటించిన తేదీనుండి అయినా విధిగా అటువంటి అమ్మకాలూ, పంపకాలూ చెల్లవనికూడా చెప్పిందిలేదు. నియమిత అధికారి యిప్పటినుండి జరిగే పంపకాలూ, అమ్మకాలూ సబబైనవి కావని అనుకుంటే అవి చెల్లవని ప్రకటించవచ్చు.

పోగా ప్రతిపాదించిన కాలు రేటు ప్రణాళికా సంఘం సూచనల కంటే యెక్కువ. అదనపు భూమికి ఇవ్వదలచిన నష్టపరిహారమూ యెక్కువే. అయినా అదనపు భూమంటూ వుంటేనే గదా నష్టపరిహారం యెక్కువా తక్కువా అని విచారించటం!

"దీన ముండగానే ఇల్లు చక్కబెట్టుకోమ"నిపెచ్చరించి, పెచ్చరించి ఇప్పటికీ బిల్లును మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. ముప్పయి స్టాండర్డ్ ఎకరాలకుఎక్కువవున్న వాళ్లకైనప్పటికైనా తప్పకునేందుకు అంతు లేనన్ని అవకాశాలు కల్పించింది. ఇక వంపకాలకి మిగిలే భూమి ఏ మున్నది? "ఎల్లకి ఎల్లి, సున్నాకు సున్న."

ఈ కుటుంబ వరిమితి భూమి కంటే అదనంగా "స్త్రీ ధనం" కింద వది స్టాండర్డ్ ఎకరాలు అట్టిపెట్టుకోవచ్చు. అంటే కుటుంబంలో ఎందరు స్త్రీలుంటే అందరికీ తలకొక వది యెకరాల చొప్పున మినహాయింపవుతుంది.

అయిదుగురు సభ్యులున్న కుటుంబం అని పేరేగాని, అందులో ఇది వరకే తమపేట ఆస్తిగలవారు తమ భాగాలు వేరని, తమకు కుటుంబ ఆస్తితో నిమిత్తం లేదనీ ప్రకటించవచ్చు. ప్రభుత్వానికి యీ బిల్లును ప్రకటించటానికే రెండు పంచవర్ష ప్రణాళికల కాలం పట్టిందిగాని, ఇదివచ్చే నాటికి సర్వసన్నద్ధులై వుండాలని భూస్వాములు అవసరమైనవంపకాలు,అమ్మకాలూ ముందే పూర్తి చేసుకున్నారు. కనుక గరిష్ఠ పరిమితి వరకూ కుటుంబంలో ప్రతివ్యక్తీ భూమి కలిగి యుండవచ్చు.

తోటలూ, బీళ్లూ, పాడివెలువుల క్షేత్రాలూ మొదలైన వాటిని పరిమితినుండి మినహాయించవచ్చనిస్పష్టాతిస్పష్టంగా చట్టంలోనే పొందుపరిచారు. అంటే ఎక్కువ భూమి కలవారు తమ భూమిని తోటలుగా, బీళ్లుగా, పాడివెలువుల క్షేత్రాలుగా మార్చుకోవటానికి అవకాశం యిచ్చింది.

అవిధంగా కాపాడుకోదలచుకున్న భూమి ఎంతవుండాలో పరిమితికూడా లేదు. నియమిత అధికారి మాత్రం అది మరీ ఎక్కువగా వుందనుకుంటేనో, సహేతుకమైన కోర్కె కాదనుకుంటేనో తిరస్కరించవచ్చు. విధిగా తిరస్కరించాలనే నియమమైనా లేదు.

ధర్మకర్త భూములకూ, విద్యాసంస్థల,సహకారసంఘాల భూములకూ, ఈనాం భూములకూ పరిమితులు లేవు.

ఇంతవరకూ గరిష్ఠ పరిమితి సంస్కరణనుండి తప్పుకోవాలనే ఉద్దేశ్యంతో భూములు అమ్మినా, పంచుకున్నా, దానినా అవి చెల్లవని చెప్పేందుకు ఏ క్లాజూ బిల్లుగోలేదు. బిల్లు ప్రకటించిన తేదీనుండి అయినా విధిగా అటువంటి అమ్మకాలూ, పంపకాలూ చెల్లవనికూడా చెప్పిందిలేదు. నియమిత అధికారి యిప్పటినుండి జరిగే పంపకాలూ, అమ్మకాలూ సబబైనవి కావని అనుకుంటే అవి చెల్లవని ప్రకటించవచ్చు.

పోగా ప్రతిపాదించిన కాలు రేటు ప్రణాళికా సంఘం సూచనల కంటే యెక్కువ. అదనపు భూమికి ఇవ్వదలచిన నష్టపరిహారమూ యెక్కువే. అయినా అదనపు భూమంటూ వుంటేనే గదా నష్టపరిహారం యెక్కువా తక్కువా అని విచారించటం!

"దీన ముండగానే ఇల్లు చక్కబెట్టుకోమ"నిపెచ్చరించి, పెచ్చరించి ఇప్పటికీ బిల్లును మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. ముప్పయి స్టాండర్డ్ ఎకరాలకుఎక్కువవున్న వాళ్లకైనప్పటికైనా తప్పకునేందుకు అంతు లేనన్ని అవకాశాలు కల్పించింది. ఇక వంపకాలకి మిగిలే భూమి ఏ మున్నది? "ఎల్లకి ఎల్లి, సున్నాకు సున్న."

ఈ కుటుంబ వరిమితి భూమి కంటే అదనంగా "స్త్రీ ధనం" కింద వది స్టాండర్డ్ ఎకరాలు అట్టిపెట్టుకోవచ్చు. అంటే కుటుంబంలో ఎందరు స్త్రీలుంటే అందరికీ తలకొక వది యెకరాల చొప్పున మినహాయింపవుతుంది.

అయిదుగురు సభ్యులున్న కుటుంబం అని పేరేగాని, అందులో ఇది వరకే తమపేట ఆస్తిగలవారు తమ భాగాలు వేరని, తమకు కుటుంబ ఆస్తితో నిమిత్తం లేదనీ ప్రకటించవచ్చు. ప్రభుత్వానికి యీ బిల్లును ప్రకటించటానికే రెండు పంచవర్ష ప్రణాళికల కాలం పట్టిందిగాని, ఇదివచ్చే నాటికి సర్వసన్నద్ధులై వుండాలని భూస్వాములు అవసరమైనవంపకాలు,అమ్మకాలూ ముందే పూర్తి చేసుకున్నారు. కనుక గరిష్ఠ పరిమితి వరకూ కుటుంబంలో ప్రతివ్యక్తీ భూమి కలిగి యుండవచ్చు.

తోటలూ, బీళ్లూ, పాడివెలువుల క్షేత్రాలూ మొదలైన వాటిని పరిమితినుండి మినహాయించవచ్చనిస్పష్టాతిస్పష్టంగా చట్టంలోనే పొందుపరిచారు. అంటే ఎక్కువ భూమి కలవారు తమ భూమిని తోటలుగా, బీళ్లుగా, పాడివెలువుల క్షేత్రాలుగా మార్చుకోవటానికి అవకాశం యిచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ద్వితీయ రైతు మహాసభ

సత్తెనపల్లిలో ఏప్రిల్ 29, 30, మే 1 తేదీలలో జరపాలని నిర్ణయం

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు అధ్యక్షులుగా ఆహ్వాన సంఘం ఏర్పాటు

సత్తెనపల్లి, ఏప్రిల్ 7

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ రైతు మహాసభ గుంటూరుజిల్లా సత్తెనపల్లిలో ఏప్రిల్ 29, 30, మే 1 తేదీలలో జరపాలని నిర్ణయించారు

కాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షులుగా 66 మందితో ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడింది.

ఈసందర్భంలో సత్తెనపల్లి సూర్యా టాకీస్‌లో రైతుల సమావేశం జరిగింది. సమావేశానికి కాలూకాలాని వీఐది గ్రామాలనుండి 250 మంది రైతులు హాజరైనారు. వీరిలో అనేక మంది పంచాయితీ అధ్యక్షులూ, వుపాధ్యక్షులు, సభ్యులూ, రైతు ప్రముఖులూ వున్నారు. కాజుపాలెం బ్లాకు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పాటిబండ్ల శింగరయ్యగారు సమావేశానికి అధ్యక్షత వహించారు ప్రదేశ్ రైతుసంఘం కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావుగారు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, శ్రీ మాదాల నారాయణస్వామిగారు కూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రారంభంలో శ్రీ నాదెండ్ల భాస్కర రావుగారు సభకు స్వాగతం పలికారు. భూదాన ఉద్యమానికి తమ వంతు సహాయం చేయాలని తీర్మానించారు.

ఆహ్వాన సంఘం

మొత్తం వీబది ఆరుగురితో ఆహ్వాన సంఘం ఎన్నుకోబడింది. అధ్యక్షులు: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (ఎం.ఎల్ ఏ.), ఉపాధ్యక్షులు: శ్రీయుతులు దరిశి లక్ష్మయ్య, బండారు పల్లి తిరుపతయ్య (భూలిపాళ్ళపంచాయతీ అధ్యక్షులు), పాటిబండ్ల శింగరయ్య (కాజుపాలెం బ్లాకు పంచాయతీ అధ్యక్షులు), యెంద్రపాటి రామిరెడ్డి, మాదల వీరభద్రరావు, డాక్టరు చతుర్వేదుల సీతారామశాస్త్రి, పాట్లగురువరాజు (తాడ్యూరు పంచాయతీ అధ్యక్షులు)గార్లు, ప్రధానకార్యదర్శి: శ్రీ మక్కపాటి తుమ్మన్ రావుగారు (జిల్లా రైతు సభకు అధ్యక్షులు), సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు రావిపాటి సుబ్బయ్య, కొన్న కోటిరెడ్డిగార్లు కోశాధికారి: శ్రీ పాటిబండ్ల నరసింహారావుగారు, షుమారు 44 గురు సభ్యులు.

విశాలాంధ్ర

మహాసభను జయప్రదం చేయడానికి అయిదువేల రూపాయిలకు తక్కువ లేకుండా అవసరమని భావించి సాయికుల విరాళాలకై విజ్ఞప్తి చేయగా, సుమారు రు 6500 లు వాగ్దానాలు అక్కడిక్కడ వుత్సాహంతో సభలోనే ప్రకటించారు.

ప్రతినిధులు, వలంటీర్లు మొత్తం 700 మంది వరకూ వుంటారనీ అంచనాతో భోజనాల ఏర్పాటు చేయబడింది. మహాసభ జరిగే రోజుల్లోనూ వీరందరికీ రెండు రోజుల భోజనాల కయ్యే మొత్తం భోజనం శ్రీయుతులు చతుర్వేదుల సీతారామశాస్త్రి, పాటిబండ్ల శింగరయ్య, బండారుపల్లి తిరుపతయ్య, పాటిబండ్ల నరసింహారావుగార్ల నలుగురూ కలిసి భరించుటకు అంగీకారం ప్రకటించారు. మూడవ రోజు భోజనం ఒక భూట మూడలవాయ, రెండవ భూట వుయ్యూరువాసులూ కూడా భరించుటకు తమ అంగీకారం ప్రకటించారు. పెదకాకాని, మంగళగిరి గ్రామాల భారెట్టు రైతులు 490/- రూపాయలు విరాళం యిచ్చారు. సాన్న పాడు స్టేషను, రు 200 లు, పణిదం రు 200 లు, వడ్డీవల్లి వారు రు 116 లు, కంచలు, మిరపకాయలు తమ వాగ్దానంగా ప్రకటించారు లంకెలమూరుపాడు రు 200 లకు తక్కువకాకుండా రు 400 ల వరకు యిస్తానని వాగ్దానం చేశారు. అచ్చమ్మపాలెం రైతులు ట్రిప్పింగు భోజనాలకూ, బదనవ రైతులు ఒక లారీ కిట్టుబాటు పంపడానికి అంగీకారం ప్రకటించారు. మహాసభ రు 2500 లు విరాళాలు వసూలు చేయడానికి సమావేశంలో నిర్ణయించారు; అధ్యక్షుని అభిభాషణలతో సభ జయప్రదంగా ముగిసినది.

తర్వాత ఎన్నుకోబడిన ఆహ్వాన సంఘసభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమై మహాసభ నిర్వహణకుగాను ఆహ్వాన సంఘాలను నియమించారు. మహాసభ ఏప్రియల్ 29, 30, మే 1 తేదీలు మూడురోజులూ సత్తెనపల్లిలో జరుపుటకు నిర్ణయించారు. మహాసభకు ఉపన్యాసకులుగా శ్రీయుతులు ఇ యం. యస్. నంబూద్రిపాద్, ఎ. కె గోపాలన్, భవానీసేన్, రావి నారాయణ రెడ్డి, తరిమెల నాగిరెడ్డిగార్లను ఆహ్వానించాలని తీర్మానించారు.

మద్రాసు భూమి సంస్కరణ బిల్లు

మరికొన్ని వివరాలు

మద్రాసు, ఏప్రిల్ 7

మద్రాసు కాసనసభలో రెవెన్యూ మంత్రి శ్రీ మూణిశ్వామీలు ప్రతిపాదించిన భూస్వామ్య సంస్కరణ బిల్లుకూ ఇంకా యీ క్రింది అంశాలున్నాయి. (తొలివార్తలు నిన్న నేఁయిచ్చాం-సం.)

అయిదుగురికి మించని కుటుంబం 30 స్టాండర్డ్ ఎకరాలు ఉంచుకోవచ్చు. కుటుంబ సభ్యులు ఆయిదుగురికంటే మించి ఉన్నప్పుడు ఆపైన ప్రతి ఒక్కరూ అయిదు స్టాండర్డ్ ఎకరాలు కలిగి ఉండవచ్చు.

కుటుంబంలో వ్యక్తులపేరిట వున్న కొంతభూమిని కలిపివున్నా, అందరికీ కలిపివమిష్టిగావున్నా కుటుంబం కింద ఉన్నట్లే పరిగణిస్తారు.

స్టాండర్డ్ ఎకరమంటే య 1 కి రు 10 లు గానీ, అంతకుమించిగానీ భూమి శిస్తు విధించిన ఒక యకరా మాగాణి అని నిర్వచించారు.

2. రు 10-కి లకి తక్కువ శిస్తు అయితే 1 1/7 ఎకరం.

3. రు 8 4 ల మధ్య అయితే 1 2/3 యకరం.

4 రు 4 ల లోపు అయితే 2 ఎకరాల మాగాణి

5. రు 2 లు-4 ల కంటే మించి అయితే 2½ ఎకరాలు.

6 రు 1-4-0, 2-0-0 మధ్య అయితే మెట్ట 3 ఎకరాలు.

7. రు 1-4-0 లోపు అయితే 4 ఎకరాలు.

8. ఈసాం మాగాణిగాని, నీటి తీరవున్న ఈసాం మెట్టగాని అయితే 1-2/5 ఎకరం.

9 గవర్నమెంటు నీటి వనరున్న ఈసాం మెట్ట అయితే 2 ఎకరాలు.

10. ఇతర ఈసాం మెట్ట అయితే 3 ఎకరాలు.

(అనగా మంచి మాగాణి ఒక ఎకరము, సామిరకం మెట్ట 4 ఎకరాలు, ఒక స్టాండర్డ్ ఎకరం క్రింద లెక్క.)

ల్యాండు బోర్డు

ఈ కనుకలాల గరిష్ఠపరిమితి నిర్ణయించటానికి ఒక న్యాయమూర్తి, నలుగురు అధికార సభ్యులుగల ల్యాండుబోర్డు ఏర్పాటు చేయబడుతుంది. అదిమూడేళ్లో దాకా ఉంటుంది. బోర్డు నిర్ణయాలపై అప్పీలు అవకాశం ఉండదు.

పరిమితికి మించి భూమిగలవారు వివరాలన్నీ ఈ చట్టం ప్రకటించిన 90 రోజులలోగా నిర్ణీత అధికారికి తెలియజేయాలి.

నష్ట పరిహారం

మిగులు భూములకు నష్టపరిహారం చెల్లించడానికి సాలుసరి నిధి రాదాయం తేలుస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన కాలంకేటు నుంచి వీటి తీరువా, సర్ ఛార్జీలు కలిపి వున్న భూమిశిస్తు మినహాయించగా మిగిలింది నికరాదాయం కింద లెక్క.

దీనికి 9 నుంచి 12 రెట్లదాకా దశల వారీగా నష్టపరిహారం చెల్లిస్తారు.

మినహాయింపు

ప్రభుత్వానికీ, స్థానిక సంస్థలకూ, విద్యాసంస్థలకూ, సహకారసంఘాలకూ చెందిన భూములు, ఆడవులు, కొండ ప్రాంతాలు, తోటలు, తోపులు, గ్రామదానం భూములు, పరిక్రమల భూములు యుద్ధ బహుమానాలుగా వచ్చిన భూములు – ఈ చట్టంనుండి మినహాయించబడ్డాయి.

చెరకుతోటల విషయం నిర్ణయించటానికి షుగర్ ఫ్యాక్టరీలకోసం శేర్వాటు చేయబడతాయి.

ఈచట్టం అమలు జరిపించటానికి ప్రత్యేక విచారణసంఘాలు (ట్రిబ్యునల్స్) ఏర్పాటు చేస్తారు.

కడప జిల్లాలో శిస్తు కమిషన్

హైదరాబాదు, ఏప్రిల్ 6

కడపజిల్లా జమ్ములమడుగు, రాయచోటి, కమలాపురం తాలూకాల్లోని కొన్ని గ్రామాలకు ప్రభుత్వం శిస్తు కమిషన్ నియమించబోతున్నది. పల్లగిరుల లోపు పంట పండిన గ్రామాలకు శిస్తు కమిషన్, 4-6 అణాల పంట పండిన గ్రామాలకు సగం కమిషన్ నియమించబడింది. ఈ గ్రామాలలో తక్కువ కంతుల వసూళ్ళు కూడా 1960 డిసెంబరుకు వాయిదా వేశారు.

సరిహద్దు సమస్యపై చర్చకు నేపాల్ ప్రతిపక్ష ప్రయత్నం

కాఠ్మండు, ఏప్రిల్ 6

నేపాల్‌లోని ఏసీపీ ప్రాంతాలను చైనా కోరిందో వివరంగా చెప్పవలసిందని ప్రతినిధుల సభలో ప్రతిపక్షంవారు కోరినకోరికను ప్రధాని కొయిరాలా నేడు నిరాకరించారు. ప్రస్తుతం చైనాలో వున్న ప్రాంతాల్లోని కొన్నింటిని తాము కోరారని ఆయన తెలిపారు. ఎవరెస్టు పర్వతంపై చైనా హక్కునితామునిరాకరించామన్నారు. వీటికి సంబంధించిన వివరాలను పెట్లడి చేయడంగాని, చర్చించడంగాని ప్రజా శ్రేయస్సుకి అనుగుణం కాదన్నారు.

ప్రతిపక్షాలవారు దానితో తృప్తి చెందక వాయిదా తీర్మానాన్ని కోరగా ఈ తీర్మానానికి అనుమతి ఇవ్వవలసిందని ప్రతిపాదిస్తూ భారత్ పాంఛెర్, "మనం మన భూభాగాన్ని మాత్రమే కోరాము. మనకు చెందని ప్రదేశాన్ని మేమిూ కోరలేదు" అని అన్నారు.

ఇప్పుడీ విషయం ఉభయదేశాల ప్రభుత్వాల మధ్య చర్చనీయాంశంగా ఉన్నది కాబట్టి, ఇక్కడ దీనిని చర్చించడం అనవసరమని హోమ్ మంత్రి యస్. పి. ఉపాధ్యాయ అన్నారు.

దానిమీదట స్పీకర్ కృష్ణప్రసాద్ ఉపాధ్యాయ తీర్మానానికి అనుమతి నిరాకరించారు.

పశ్చిమ నేపాల్‌లోవున్న లిపు అనే ప్రాంతంలో చైనావారు వున్నలను వున్నట్లు మాటనిజమేనా అన్న ప్రశ్నకు అంతకుముందు కొయిరాలా జవాబు చెబుతూ, ప్రభుత్వానికి ఇటువంటి సమాచారం ఏమిూ అందలేదన్నారు.

ఎవరెస్టుపర్వతం సమస్యను అవకాశంగా తీసుకొని నేపాల్ కాంగ్రెస్ పత్రిక 'కల్పన', 'కాఠ్మండు' అనే ఇంగ్లీషు పత్రిక లాంటివి చైనా వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నాయి.

పాకిస్తాన్ నుండి హిందువుల వలస

అక్కడ మైనారిటీల జీవనపరిస్థితులు కఠినంగావున్నందువల్లనేనని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

పాకిస్తాన్‌లో మైనారిటీ మతాల వారి జీవన పరిస్థితులు కఠినంగా వుండటం కారణంగానే హిందువులు అడపదడపా పాకిస్తాన్‌నుండి భారత దేశానికి వలసవస్తున్నారని, రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు.

శ్రీ నవాబ్‌సింగ్ చాహాన్ అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానంగా 1959 డిసెంబరులో 1026 గురు, 1960 జనవరిలో 665 మంది, ఫిబ్రవరిలో 904 మంది ఇండియాకు పాకిస్తాన్ నుండి వచ్చారని తెలిపారు.

సభ్యులు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు ప్రధానిసెక్రటరీ జవాబుచెప్పుతూ యీ సమస్యపై పాకిస్తాన్‌తో ఎలాంటి ప్రత్యేక సంభాషణలూ జరపలేదన్నారు అయితే సమావేశాలు జరిగినప్పుడల్లా అలాంటి విషయాలను ఉదహరించడం జరిగిందన్నారు.

శ్రీ దావూద్‌అలీమొజ్దా: స్వయంగా పోయిూ పాకిస్తాన్‌కు వెళ్ళిన ముస్లింలు కూడా భారతదేశానికి తిరిగి వస్తున్నారు. పాకిస్తాన్‌లో మైనారిటీల జీవనపరిస్థితులే కఠినంగా వున్న పత్రికలో యిదెలా సాధ్యం కాగలదు?

ప్రధాని: ఇండియాకు తిరిగి రావడం వల్లనే తమకు పట్టాభూములు కాగలవని ముస్లింలు కూడా భావించుతున్నట్లు వునం అనుకోవాలి.

ఫరీదుల్ హక్ అన్సారీ: పాకిస్తాన్‌లో వివిధ మతాలవారి మధ్య ఉద్రిక్త పరిస్థితి ఇంకా తగ్గలేదా?

ప్రధాని: ఇప్పుడు చాలా సంతోషంగా ఉద్రిక్త పరిస్థితే లేదు. ఆ ఉద్రిక్త పరిస్థితి అంతా పాకిస్తాన్ పత్రికల్లో మాత్రమే. అప్పుడప్పుడు కొందరు వాడుతున్న మాటల్లో మాత్రమే మనమూహాం ప్రజలకు సంబంధించినవరకు వరుకూ ఉద్రిక్త పరిస్థితి వుంది.

తమిళంలో రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

శ్రీ టి. పట్టాభిరామన్, శ్రీ థానప్ (శ్రీనివాస్ (కాంగ్రెసు) నేడు రాజ్యసభ సభ్యులు తమిళభాషలో ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రయాణీకుల నావల నిర్మాణానికి ఆర్థిక సాయం

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ద్వితీయ ప్రణాళికాకాలంలో కాశ్మీరు పభుత్వంలో నూతనంగా ప్రయాణీకుల నావలనునిర్మించేందుగాను 15 లక్షల రూపాయలను సహాయంగా కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో శ్రీ పి సి బారా అడిగిన ప్రశ్నకు సమాధానంగా రవాణా కమ్యూనికేషన్ల మంత్రి డాక్టరు సుబ్బరాయన్ తెలియజేశారు

తిరువనంతపురం, ఏప్రిల్ 6

దక్షిణమండలి ఉన్మాది పోలీసు సిబ్బందిలో కొద్ది ప్రభుత్వ రిజర్వు పోలీసులను కూడా చేర్చే ప్రశ్న మళ్ళీ ఉదయించవచ్చు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ ఉన్మాది పోలీసుసిబ్బంది పథకానికి అంగీకరించలేదు. ఇందుకు ప్రస్తుత హోంశాఖమంత్రి అనుకూలంగా వున్నారని తెలుస్తున్నది.

ఆర్. టి. సి. బస్సుల్లో సీట్ల రిజర్వేషన్

హైదరాబాదు, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ బస్సులలో దూర ప్రయాణం చేసేవారు తమ సీట్లు ముందుగానే రిజర్వు చేసుకోవచ్చు. ఇందుకై వారు ముందుగానే డిపోలకు వెళ్ళి సీటుకు 25 నయాపైసలు చెల్లించవలసివుంటుంది. అయితే రిజర్వేషన్ కాని ఇచ్చినబుబ్బటి పరిస్థితుల్లోనూ వాపసు ఇవ్వబడదు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో దుర్ఘటనలు

విజయపురి, ఏప్రిల్ 6

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో మార్చి 20 నుండి 24 వ తేదీలలో జరిగిన రెండు దుర్ఘటనలను గురించి ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ లేబర్ యూనియన్ కార్యదర్శి శ్రీ మోటూరి పరంధామయ్యగారు ఈ క్రింది వివరాలతో రిపోర్టు చేశారు

దుర్ఘటనలో గాయపడిన కార్మికుల పేర్లు: డి ఆదిశేష్, ఎం కృష్ణన్, పి కృష్ణన్, పొన్నస్వామి.

సోషలిస్టుపార్టీచే ఫానోల్లంఘన ఉద్యమం

సోల్వాపూర్, ఏప్రిల్ 6

సోమవిస్టుపార్టీ వారు వచ్చే మే నెల 1వ తేదీనుండి ఫానోల్లంఘనోద్యమం ప్రారంభిస్తామని సోమలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఫాలేశ్వర్‌దయాళ్ రేడు చెల్లడించారు.

ఆదాయపన్ను నుండిడుత్పత్తి దారుల సహకార సంఘాల మినహాయింపు: ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఆదాయం పన్ను నుండి మినహాయించవచ్చునని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తన అంగీకారాన్ని సూచించినట్లు తెలుస్తోంది

ఆర్థిక సమస్యలపై పార్లమెంటు సభ్యుల యిస్టాగోష్ఠి సంప్రదింపుల కమిటీతో శ్రీ మొరార్జీ మాట్లాడుతూ ఈ సూచన చేశారు.

ఆర్థికమంత్రి ఇంతకుముందుబడ్జెట్‌పై ప్రసంగిస్తూ సహకార సంఘాల వ్యాపార సంబంధమైన ఆదాయం పదివేల రూపాయలకు మించితే అది ఆదాయపు పన్ను నుండి మినహాయించబడదని తెలియజేశారు. అయితే ఈ ప్రతిపాదననుండి వ్యవసాయ సహకార సంఘాలను మినహాయించగలమని అప్పుడు చెప్పారు

ఈ వేళ జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అమలు జరపవలదని సభ్యులు కోరారు. అయితే అందుకు ఆర్థికమంత్రి అంగీకరించలేదు. పెద్దపెద్ద మొత్తాలనలాభాలుగా గడించుతున్న మార్కెటింగ్ సొసైటీలపైనా వినియోదారుల సహకార సంఘాలపైనా, పంచదార ఫ్యాక్టరీలను నిర్వహించుతున్న సహకార సంఘాలకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఎందుకు విధించబడదని ఆయన ప్రశ్నించారు. అయితే కేవలం ఉత్పత్తిదార్లైన సహకార సంఘాలుగావున్న వాటిని మాత్రం పన్ను నుండిమినహాయించగలమన్నారు.

పాయ ప్రయోజనాలకోసం ఉపయోగించే డీజిల్ ఆయిల్‌పైనా, ట్రాక్టర్లపైనా పన్నులను తగ్గించాలని కోరారు.

మంత్రి రాజబహదూర్ మాట్లాడుతూ ఇప్పటికే మోటారు రవాణా పరిశ్రమపైనా పన్నుల భారం అధికంగా వున్నదనీ, తగ్గించడం అవసరమనీ అభిప్రాయపడ్డారు. ఎక్సుసాజు ఫిలింపైనా పన్ను విధింపడం వలన ఫిలిం పరిశ్రమ దెబ్బతినుతుందని, అందువలన ఈ పన్నులను తగ్గించేందుకు తాను ఆర్థికమంత్రితో మాట్లాడగలనని సమాచారశాఖ మంత్రి డాక్టర్ కేస్కర్ సభ్యులకు హామీనిచ్చారు.

తన పార్టీ సభ్యులేగాక మంత్రివర్గ సభ్యులు కూడా సంతోషం వెలిబుచ్చినతర్వాతనే కేంద్ర ఆర్థికమంత్రి గారు తగిన విధంగా ప్రతిస్పందించగలడో లేదో చేచి చూడాలని లాబీగార్లాల్లో అనుకొంటున్నారు.

కొణిజర్ల కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు భవనం

శ్రీ రావి నారాయణరెడ్డిగారిచే ప్రారంభోత్సవం

ఖమ్మం, ఏప్రిల్ 6

ఖమ్మం జిల్లా కొణిజర్ల గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న గ్రామ కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు భవనానికి ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.

ఆహ్వాన ఖమ్మంజిల్లా పర్యటన సందర్భంలో నిన్నటి రోజున యీ గ్రామాన్ని దర్శించారు. ఉదయం 9 గంటలకు వారికి గ్రామ ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు మేళతాళాలతో ఎదురేగి స్వాగతమిచ్చారు. గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి, పంచాయతీబోర్డు అధ్యక్షులు అయిన శ్రీ పామిసేని నారాయణగారు ఆయకట్టు మొత్తం వస్త్రాలు.ఇచ్చి సత్కరించారు.

శ్రీ నారాయణ రెడ్డిగారు తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"పన ఆంధ్రప్రదేశ్‌లో స్వతంత్రంగా గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులను కట్టడంలో పడిందాలా తక్కువ.అయితే నేను ఖమ్మంజిల్లాకు బయ్యారానికు యీ మధ్య జిల్లాలలోనే ఇప్పటికి నాలుగు ఆఫీసులను నిర్మించుకున్నట్లు తెలిసి సంతోషించాను. వాటన్నిటికన్నా కొణిజర్ల ప్రజలునిర్మించుకొన్న భవనం గొప్పది. దీని నిర్మాణానికి ఎంతోమంది నైతికులుకూడా శ్రమదేశారు. అర్థికంగా సహాయపడ్డారు. అందుకనే ఇంతటి గొప్పభవనాన్ని నిర్మించుకోగలిగారు. ఇలా మీరంతా కలసి నిర్మించుకొన్న ఈ భవనానికి ప్రారంభోత్సవం జరిపే గౌరవాన్ని కొణిజర్ల ప్రజలు నాకిచ్చినందుకు నేనెంతో సంతోషిస్తున్నాను."

తమ్మవారి గ్రామ ప్రజలందరికీ అల్పాహారవిందు ఏర్పాటు చేయబడింది.

పాక్‌కు తూర్పు నదీ జలాల సప్లయి

కొంత కాలంపాటు యివ్వడానికి భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

గతంలో భారత-పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందం కాల పరిమితి ఈ సంవత్సరం మార్చి 31 తో రద్దయినందున, పాకిస్తాన్‌కు యింతకు ముందులాగే కొంత కాలంపాటు తూర్పు నదులనుండి నీరు సప్లయి చేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ విషయాన్ని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం నేడు లోక్‌సభలో ప్రకటించారు.

నదీజలాల విషయమై తాత్కాలిక ఏర్పాట్లున్నింటినీ పూర్తిచేసుకోవడంలో జరిగిన జాప్యానికి, నదీజలాల పంపిణీపై ఒప్పందం జరగడంలో ఆలస్యం జరిగినందుకు మంత్రి విచారం వెలిబుచ్చారు. ఒప్పందాల కాలపరిమితి పూర్తయినప్పటికీ గతంలోలాగా నదీజలాల పంపిణీ యథాతథంగానే జరుగుతుందని అన్నారు. ఇప్పుడుకూడా ఈ పద్ధతిని కొంతకాలంపాటు అమలుజరపాలను కున్నామని చెప్పారు.

ఈ విషయమై ప్రభుత్వదృష్టికి తెస్తూ తాను ప్రధాని శాస్త్రిగారికి పంపిన తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ వాజ్‌పాయ్, నదీజలాల పంపిణీ సమస్యాపరిష్కారంలో పాకిస్తాన్ కొత్తచిక్కులు కిల్పిస్తున్న మాట నిజమేనా అని అడిగారు.

"ఆటంకంటేమీ" లేదని మంత్రి సమాధానమిచ్చారు

ప్రశ్న: ఒప్పందానికి రాకుండా ఆలస్యం జరగడానికి పాక్ ప్రభుత్వం కారణమా?

ప్రధానమంత్రి కోశ్‌గిన్ కల్పించుకుంటూ, ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా చర్చలు సాగుతున్నాయని, ఇది చాలా నిపుణాతనిరతమైన అనుభవమనీ చెప్పారు. ప్రతిపక్షం పాకిస్తాన్ ఏవో కొన్ని కొత్త సమస్యలు లేవదీయడం వల్లనే ఈ విషయంలో ఒప్పందం ఆదరకుండా ఆలస్యం జరగడానికి కారణమన్నారు. ఇది చాలా చిక్కు సమస్య అన్నాడు. సాధ్యమైనంత త్వరలో వివాదం పరిష్కారం కావాలనే మనం కోరుకుంటున్నామన్నారు.

ప్రశ్న: ఇటీవల పాక్ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ నదీజలాల సమస్యను కాశ్మీర్ సమస్యతో ముడిపెడుతూ మాట్లాడారు. అయినపుడు కాశ్మీర్ సమస్యలోనే మొత్తం సమస్యలు ఆయుబ్ ఖాన్ నూచన ప్రాతిపదికపైనే పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తుందా?

నెహ్రూ: రెండు సమస్యలకు సంబంధంలేదు. ఉపన్యాసాల్లో అనేక విషయాలను గూర్చి ప్రస్తావన వుంటుంది. అయితే ఈ రూపంలో వాటిని వివరించి చెప్పడం సాధ్యం కాదు

భారత - అరబ్ రిపబ్లిక్ సంబంధాలు

నాజర్ ప్రసంగం

మద్రాసు, ఏప్రిల్ 6

ఆసియా - ఆఫ్రికాల మధ్య సంఘీభావానికి భారత-అరబ్ రిపబ్లిక్‌లమధ్య స్నేహ సంబంధాల అభివృద్ధియే ప్రాతిపదిక అని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడిక్కడ తన గౌరవార్థం జరిగిన పౌర సన్మానం సందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు

మద్రాసు కార్పొరేషన్ నేడు పౌరసన్మానం జరిపింది.

ఈ సంఘీభావం స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకోసం పోరాడుతున్న వివిధ దేశాలకు ఎంతో సహాయకారి కాగలదని నాజర్ అన్నారు.

ఉభయ దేశాలమధ్య ఇప్పటి సంబంధాలను యింకా అభివృద్ధి చేసుకోవాలన్నారు. మనందరి ఆశలూ, పౌరాభిలాషలూ ప్రపంచంలో శాంతి వున్నంతకాలమూ ప్రపంచంలో శాంతి వుండదు ఇటు ఆసియా మా స్నేహ పాలస్తీనా ప్రజల తమ హక్కులకోసం పోరాడుతున్నారు. ఆటు ఆల్జీరియాలో వంకలాది వీరుల స్వాతంత్ర్య సాధనకోసం అసువులర్పిస్తున్నారు. ఇటు దక్షిణాఫ్రికాలో మాస్తే మానవ ప్రతిపత్తి ఆర్మగారకంకోసం ప్రజలు పోరాడుతున్నారు. అందుచేత ఆసియా - ఆఫ్రికాప్రజలమధ్యసంఘీభావంపుష్కలంగావడానికి భారత - అరబ్ రిపబ్లిక్‌ల మధ్య స్నేహం యింకా పెంపొందాల్సి వుంది "

ఆల్బేనియా సరిహద్దుపై గ్రీక్ సైనికుని కాల్చివేత

మాస్కో, ఏప్రిల్ 6

ఆల్బేనియా - గ్రీసు సరిహద్దులో ఆల్బేనియా భూభాగాన్ని ఉల్లంఘించిన గ్రీకు సైనికదళంలో ఒకరిని ఆల్బేనియా సరిహద్దు కాపలాదళం కాల్చివేసింది. ఈ విషయం నిన్న ఇక్కడ "టాస్" ప్రకటనలో వెల్లడయింది.

ఆల్బేనియా రాజధాని టిరానా నగరంనుంచి వచ్చిన "టాస్" వార్తలో ఇలా వుంది.

ఈ నెల 4వ తేదీన ఆల్బేనియా విదేశాంగమంత్రి బేహార్ట్‌పిల్లా విర్య రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డ్‌కు ఒక టెలిగ్రాం పంపారు అందులో ఏప్రిల్ 4వ తేదీ ఉదయం ఆల్బేనియా రాజ్య సరిహద్దుని కాప్‌స్టయిన్ వద్ద గ్రీకు సైనికులు అతిక్రమించారనీ, ఆల్బేనియా భూభాగంలో 500 మీటర్లలో పలికి చొరబడి కాల్పులకోసం పోరాడుతున్నారనీ, ఆల్బేనియా సరిహద్దు కాపలాదళంపై కాల్పులు జరిపారనీ తెలియజేశారు.

అతర్వాత ఇరుపక్షాలకు ఘర్షణ జరిగింది. దానిలో గ్రీకుసైనికులలో ఒకరు మరణించారు. అతని భౌతిక కాయం సరిహద్దుకు 4-0 మీటర్ల దూరంలో ఆల్బేనియా భూభాగంలో దొరికిందని తెలిపారు

ఈ చర్యకు ఆల్బేనియా ప్రభుత్వం చాలా తీవ్రమైన నిరసన ప్రకటిస్తున్నదనీ, ఇది ముందుగా అనుకుని జరిపిన చర్యగా భావిస్తున్నదనీ వెలిబుచ్చారు. అంతేగాక "నైసా ప్రధాన మంత్రితో నేను జరిపే సంభాషణలను గురించి పబ్లిసిటీ కల్పించడానికే పార్లమెంటుకు తెలియజేస్తాను" అని కూడ శ్రీ నెహ్రూ ఈ ప్రతిపక్షాలవారికి హామీనిచ్చారు

చౌ-ఎన్-లై రాక కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలకు ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

నైసా-భారత సరిహద్దు వివాదంపై కాను క్రితంసారి పార్లమెంటులో ప్రసంగించిన వాటికీ, నేటికీ భారత ప్రభుత్వాభిప్రాయాలలో ఏమయినా మార్పేమో రాలేదని పార్లమెంటులోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల నేతకు సమాధానంగా నేడు ప్రధాని నెహ్రూ చెప్పారు.

ఈ ప్రతిపక్షాలు 4వ తేదీన ప్రానిన లేఖకు ఇచ్చిన యిజాబాబులో ఏవో కొన్ని ముందే విధించిన మరతులను అంగీకరిస్తే చేతప్ప తనతో జరిపే సంప్రదింపులలోనికి నైసా ప్రధానిని ఆహ్వానించనని కానెన్నడూ చెప్పియుండలేదని శ్రీ నెహ్రూ అన్నారు. "అప్పుడూ, ఇప్పుడూకూడ నేనాపాడు ముందుగా చెప్పిన ఏయే మరతులను గురించి ప్రస్తావించానో అవే నేటికీ ఈ సంప్రదింపులను మంచిభం చేస్తాయని భావిస్తున్నాను. అలాగాక పోయినట్లయితే ఇరుపక్షాల మధ్య చాలా పెద్ద లేడా వుండిపోతుంది" అన్నారు.

ఈ ప్రతిపక్షాల ప్రానిన లేఖలో నైసా ప్రధానితో శ్రీ నెహ్రూ జరిపే సంప్రదింపులలో సుపాద్దు పుట్టస్థపై భారతదేశ సైఖరి సడల కుండా చూడాలని అర్థించారు.

ప్రధాని నెహ్రూ ప్రానిన యీ సమాధానాన్ని పి. ఎస్ పి నాయకుడు శ్రీ కృష్ణంరాయ్, ఎం పి. కి పంపారు అందులో ఇలా వుంది.

"స్వాతంత్ర్యం రాకపూర్వమూ, ఆ తర్వాతకూడా మనవిధానం ఒక్కటే ఇతర ప్రభుత్వాల ప్రతినిధులతో సమావేశమై, చర్చించడానికి - ఆయా విషయాలపై వారితో ఏకీభవించక పోయినప్పటికీ - మనం ఏనాడూ నిరాకరించడం జరగలేదు "

ప్రధాని చౌ ఎన్-లై ఇక్కడికు రచ్చినప్పుడు ఎలాంటి పౌర సన్మానం జరపరాదని యీ ప్రతిపక్షాలు కోరిక కోర్కెను ప్రస్తావించి ఇతర ప్రభుత్వాధినేతలు, ప్రధాన మంత్రులు భారతదేశానికి అతిథులుగావచ్చినపుడు వారికి చేస్తే ఆదరానికి సంబంధించిన నిబంధనలు, సాంప్రదాయాలు వున్నాయని చెప్పి, "ఈ నిబంధనలకు, సాంప్రదాయాలకు కట్టుబడి యుండక పోవడం, ఒక ప్రముఖ అతిథికి చేసే మర్యాదలలోలోటులకలగడంతనేదిచాలా అసాధారణంగా, అసంబద్ధంగా వుండడమేగాక, భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాలకే విరుద్ధం" అని ప్రధాని నెహ్రూ తమ జవాబులో తెలిపారు.

అంతేగాక "నైసా ప్రధాన మంత్రితో నేను జరిపే సంభాషణలను గురించి పబ్లిసిటీ కల్పించడానికే పార్లమెంటుకు తెలియజేస్తాను" అని కూడ శ్రీ నెహ్రూ ఈ ప్రతిపక్షాలవారికి హామీనిచ్చారు

అరబ్ రిపబ్లిక్‌లో భారత ఫిల్మ్‌లు

ప్రదర్శించడానికి గల చిక్కులను తొలగిస్తామని నాజర్ హామీ

మద్రాసు, ఏప్రిల్ 6

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో భారతీయ ఫిల్మ్‌ల ప్రదర్శనకు ఎదురయ్యే చిక్కులన్నింటినీ తొలగించడానికి అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం సిద్ధంగా వుందని రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడిక్కడ మద్రాసు సినీకళాకారులు తన గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ తెలిపాడు.

విందు దాదాపు గంటసేపు జరిగింది. విందు సందర్భంలో మధ్య మధ్యలో ప్రేక్షకులు హాస్యధ్వనులు చేశారు విందుకు ప్రముఖ తమిళ నటకులు కూడా హాజరైనారు

నాజర్ ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు.

"మన ఉభయదేశాల మధ్య సమీపస్థకు సాంస్కృతిక సంబంధాలు ఎక్కువగా దోహదం చేస్తాయనే నేను నమ్ముతున్నాను అరబ్ దేశాలలో భారతీయ ఫిల్మ్‌లలో, అరబ్ దేశాలలో భారతదేశంలోనూ ప్రదర్శించడంవల్ల ఉభయదేశాల ప్రజలమధ్య స్నేహ సంబంధాలు మరింత పటిష్టం కావలసి వుంది. అంతేగాదు, అది కాంతికీ, ఆసియా - ఆఫ్రికా ప్రజలసైతిక శక్తికికూడ మంచి దోహదం చేయగలదు.

"అరబ్ ఫిల్మ్‌లను యిక్కడ ప్రదర్శించడంలో మీకు కొన్ని చిక్కులు ఏర్పడవచ్చు అలాగే మీ ఫిల్మ్‌లను ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో ప్రదర్శించడం వల్లా మీకుకొన్ని చిక్కులు ఎదురు కావచ్చు కాని, ఈ చిక్కులను, యిబ్బందులను తొలగించుకోవానికి మనంఉభయులం శక్తివంచన లేకుండా ప్రయత్నించాలి.

అరబ్ ప్రజల ఆసక్తి

"ఇతరుల్లో అరబ్ ప్రజలకు భారతీయ ఫిల్మ్‌లనుచూచి ఆనందించే అవకాశం లేకపోయింది. ఏడు సంవత్సరాలక్రితం కైరోలో ఒక భారతీయ ఫిల్మ్‌ను ప్రదర్శించాము. అక్కడి ప్రజలా ఫిల్మ్‌లనుచూసి చాల ఆనందించారు. ఆరువారాలపాటు ఆదరించారు. ఆలాగేమూడుసంవత్సరాలక్రితం మరో భారతీయ ఫిల్మ్‌ను ప్రదర్శించడం జరిగింది. ఇది అయిదు వారాలు ఆడింది. ఈవిధంగా మా ప్రజలు మీ పట్ల స్నేహభావాన్ని వ్యక్తం చేసుకుంటున్నారు.

"ఆసియా, ఆఫ్రికాదేశాల మధ్య స్నేహ సంబంధాలను సుస్థిరం చేసుకునేందుకు ఫిల్మ్‌లు ఉపయోగపడతాయి. ఈ అవకాశాన్ని నేను వినియోగించుకుంటాను" అని అన్నారు.

నేటి విందుకు ముద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈయన మాట్లాడుతూ, తమిళ మహాకావ్యమైన "తిరుక్కురళ్" రెండువేల సంవత్సరాలనాటిదనీ, అయినా అందులో ప్రస్తావించినఆర్థిక, రాజకీయ, సామాజిక విషయాలు నేటికీ ఉత్కృష్టమైనవేనని అన్నారు. "ఈ మహాకావ్య అనువాదం మీకద్దర లేకపోతే తర్వాత ప్రత్యేకంగా అరబిక్ భాషలోకి అనువదించి పంపుతా" మని శ్రీసుబ్రహ్మణ్యం నాజర్‌కు చెప్పారు సంగీత దర్శకుడు శ్రీ రాజుగోపాల్ నాజర్‌కు ఒక అందమైన వీణను బహూకరించారు.

తర్వాత శ్రీ శివాజీ గణేశన్ బంగారం కాపన ప్రేమికుల ఒక పెద్ద స్వాగత పత్రాన్ని నాజర్‌కు సమర్పించారు.

విందు అనంతరం నాజర్ కారులో "క్లబ్‌హౌస్"లో జరిగిన ప్రముఖ కార పద్మినిలో కరచాలనం కోసం.

ఫ్రాన్సుకి సైగేరియా హెచ్చరిక

లాగోస్, ఏప్రిల్ 6

సహారా ఎడారిలో ఫ్రాన్సు మరోసారి అణ్వస్త్రపరీక్షను గనుక జరిపినట్లయితే సైగేరియాలోని ఫ్రెంచి ఆస్తుల పన్నింటినీ జప్తుచేస్తామనీ, ఫ్రాన్సుతో కర్ర కాన్ని నిలిపివేస్తామనీ సైగేరియా ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

సైగేరియాలోకి దక్షిణాఫ్రికా సరుకుల దిగుమతి నిషేధించటానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నదని వర్తక పరిశ్రమలశాఖామంత్రి పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు.

ఢిల్లీ మేయరు కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ మేయరు పదవికి జరిగిన ఎన్నికలో కాంగ్రెసుపక్ష నాయకుడు శ్రీ లాలా సాధ్ ప్రత్యర్థియైన జనసంఘ సభ్యుడు శ్రీ హరీష్ చందర్ మీద 19 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. ఈ ఎన్నికలో కమ్యూనిస్టు సభ్యులు ఆరుగురూ తటస్థంగా ఉన్నారు.

బొంబాయి నగర ఉపాధ్యాయుల విజయం

బొంబాయి, ఏప్రిల్ 6

బొంబాయి నగరంలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న రెండువేలమంది ఉపాధ్యాయులను తొలగిస్తూ కార్పొరేషన్ గత వారం యిచ్చిన నోటీసులను మునిసిపల్ కార్పొరేషన్ ఉపసంహరించుకొన్నది కార్పొరేషన్‌కు ఎక్కువ గ్రాంటునుయిస్తామని రాష్ట్రప్రభుత్వం హామీయిచ్చిన తర్వాత ఫలితంగా కార్పొరేషన్ నోటీసును ఉపసంహరించుకున్నది.

ఆచార్యభావేతో రాష్ట్రపతి భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఇక్కడకు 25 మైళ్ళ దూరానవున్న సోకేపేటలో ఆచార్య వినోబాభావేను రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రసాదు కలుసుకొని రెండు గంటలు చర్చలు జరిపారని ఒకవార్త

ఆఫ్రికన్లపై కాల్పులు

మరోసారి ముష్కర చర్య

కేప్‌టౌన్, ఏప్రిల్ 6

ఇక్కడికి సమీపంలో వున్న పాంగ్‌లాండ్ ప్రాంతంలో, పన్లోకి వెళ్ళి వస్తున్న కార్మికులకు రక్షణగా పెట్టుకున్న ఒక పోలీసుగస్తీ దళంపై దాడి చేశారన్న మిషతో నిన్న రాత్రి పోలీసులు కొంతమంది ఆఫ్రికన్లపై కాల్పులు జరిపి, కలుగులుని గాయపర్చారు.

గాయపడ్డ ఆఫ్రికన్లను అరెస్టుచేశామని క్రిమినల్ ఆఫీసర్ ఒకరు నేడిక్కడ తెలిపారు.

హిరోషిమా అణుప్రయోగానికి బలి

హిరోషిమా, ఏప్రిల్ 6

గత మూడంచరకు మంచి ఆరోగ్యంతో వర్ధిల్లుతున్న 17 ఏండ్ల బాలిక హిరోషిమాలో ప్రేలిన అణుబాంబు కల్ల కలిగిన లుకేమియా వ్యాధికి గురై నిన్న మరణించింది 1945 ఆగస్టు 6 న యీ బాంబు ప్రేలిన వాటికి యీ బాలిక 20 నెలల పసికందు. ఈబాలిక పేరు హిరోకోకబయాషి. మూడు బాలా క్రితంకరకు ఆమెకు అణు ధార్యాశక్తి సోకినట్లుగా అగుపించ లేదు. బాంబు ప్రేలినపుడు కరీరం కాలడంగాని, యితరవిధాల తత్సంబంధమైన లక్షణాలు కల్పించలేదు. మూడు వారాలక్రితం, తలతిరగడం, ముక్కు వెంబట, చర్మంవెంబట రక్తం కారడం ప్రారంభమయింది. ఈ బాలిక మరణం హిరోషిమాలో సంచలనం కల్గించింది

దక్షిణ ఆఫ్రికాలో తిరిగి గుర్తు కార్డులు అమలు

పోర్ట్‌ఎలిజబెత్, ఏప్రిల్ 7

గుర్తుకార్డుల చట్టాన్ని ఖచ్చితంగా అమలుజరిపి, ఆఫ్రికన్లు ఆ కార్డులను మూపేలాగ తిరిగి డిమాండుచేయవలసిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం పోలీసులకుఉ త్తర్వులుజారీచేసింది వ్యాపారాభివృద్ధి మంత్రి నేడీవిషయాన్ని ప్రకటించారు. మార్చి 21 వ తేదీన జరిగిన కాల్పుల తరువాత, 26 వ తేదీనుండి ప్రభుత్వం ఈ చానం అమలును నిలిపివేసిన విషయం పాఠకులకు తెలిసినదే.

కేప్‌రాష్ట్రంలోని పోర్ట్ ఎలిజబెత్ సమీపంలోని చామర్ అనే ఆఫ్రికన్ పేటలో రెండు వర్గాలను తిరుగుల చెట్టారు.

గుర్తుకార్డులకు నిరసనగా ఆఫ్రికన్లు ప్రారంభించిన సమ్మెతో కేపంలోని పరిశ్రమలు మూలపడేలాగ కనబడింది.

తాని ఆఫ్రికన్ ప్రజలపై పోలీసుల దాడి, సైనికుల దాడి ప్రభుత్వం జరిపించిన సైనిక బలగాల దుశ్చర్యలు ఆఫ్రికాడి దేశాలను తక్కువ స్థాయిలో ఉంచడానికి మాత్రమే ప్రభుత్వం చూస్తున్నదన్నాడు. ఆ విధంగా చేసి మూలాల ఎప్పుడూ కారణాన్ని నంత దూరం దాగిపోలా చేయుటకే ప్రభుత్వం దిగ్భంధనాన్ని అమలు జరిపి ఆఫ్రికాడి వారికి ఆహార పదార్థాలు, పాలు మొదలయినవి అందకుండా చేశారనీ, దీని ప్రభావం కూడా కొంత ఉన్నదనీ ఆ విలేఖరి అంటున్నాడు.

పార్లమెంటు సింధుశాఖలో బుధవారం జరిగిన ఒక మోటారులాంచి మునిగి పోయి 67 మంది చనిపోయారు

గైట్ స్టైల్ నిరసన

కేప్‌టౌన్, ఏప్రిల్ 6

బ్రిటిష్ లేబర్‌పార్టీ సానుభూతిపరుడు హ్యూగైట్‌స్కెల్, నేడు కేప్‌టౌన్‌లో జరిగిన తన పార్టీ మహిళా సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలుజరుపుతున్న అమానుష దమనకాండ బ్రిటిష్ ప్రజలందరికీ జుగుప్స కలిగించిందని అన్నారు.

నేడిక్కడ జరుగుతున్న ఘటనలు మూలపల్లి కాసుబాల దుష్కలితాలేనని, అక్కడి ప్రజల రంగు వలుపయినంతమాత్రాన దేశ వాసులు కాళ్యకంగా తెల్ల కాళ్యకు ఆణగిమణగి పడివుండాలనేది ఆధిపాత్యవనీ, దీనిని ఖండించడానికి మాటలు చాలవనీ ఆయన అన్నాడు.

గుర్తుకార్డులు కాసవం ద్వారా అక్కడివారి జీవితాలను తక్కువ స్థాయిలో ఉంచడానికి మాత్రమే ప్రభుత్వం చూస్తున్నదన్నాడు. ఆ విధంగా చేసి మూలాల ఎప్పుడూ కారణాన్ని నంత దూరం దాగిపోలా చేయుటకే ప్రభుత్వం దిగ్భంధనాన్ని అమలు జరిపి ఆఫ్రికాడి వారికి ఆహార పదార్థాలు, పాలు మొదలయినవి అందకుండా చేశారనీ, దీని ప్రభావం కూడా కొంత ఉన్నదనీ ఆ విలేఖరి అంటున్నాడు.

పార్లమెంటు సింధుశాఖలో బుధవారం జరిగిన ఒక మోటారులాంచి మునిగి పోయి 67 మంది చనిపోయారు

బెజవాడ-హైద్రాబాద్ పాల సప్లయి కేంద్రం

అంతర్జాతీయసంస్థచే 10 లక్షల 60 వేల డాలర్ల ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

విజయవాడ - హైద్రాబాద్ పాలసరఫరా కేంద్రానికి 10 లక్షల 60 వేల డాలర్లు ఆర్థికసహాయం చేయడానికి "ఐ రా స అంతర్జాతీయ బాలల అత్యవసరనిధిసంస్థ" వారు అంగీకరించారు. ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ కృష్ణప్ప తెలియజేశారు.

శ్రీ రామిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ కృష్ణప్ప సైతం గారు చెప్పారు

మంత్రి యింకా యిలా అన్నారు: లక్ష జనాభాగల నగరాలన్నింటిలోనూ, తృతీయ ప్రణాళికాకాలంలో ప్రభుత్వం పాల సరఫరా పథకాలను అమలు జరుపుతుంది. విజయవాడ - హైద్రాబాద్ పాలసరఫరా కేంద్రానికి ఐ రా స సంస్థ 10 లక్షల 60 వేల డాలర్ల ధనాన్ని సహాయం చేయనున్నది. ఇందుకుసంబంధించిన ఒప్పందం సిద్ధంగా వున్నది. ఆంధ్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిగాయి. విజయవాడలో నెలకొల్పనున్న పాలపొడి ఫ్యాక్టరీ చాలా పెద్దది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి గాను మొత్తం 8 కోట్ల 15 లక్షలు ఖర్చు కాగలదు. ఫ్యాక్టరీ 1968 లో పని ప్రారంభిస్తుంది.

మద్రాసు రాష్ట్రంలో చిట్ ఫండు బిల్లు

మద్రాసు, ఏప్రిల్ 6

మద్రాసురాష్ట్రంలోని చిట్ ఫండ్ సంస్థల కార్యకలాపాలను అజమాయిషీ చేయడానికి వీలుగా రాష్ట్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు మద్రాసు శాసనసభలో చిట్ ఫండు బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుప్రకారం చిట్ ఫండ్ సంస్థల రిజిస్ట్రేషన్ తనిఖీ చేయడానికి, వాటికి లైసెన్సులు మంజూరుచేయడానికి ఒక డైరెక్టరును నియమిస్తారు. ఈ సంస్థలు పనిచేసే ఆవరణంలో ప్రవేశించి వాటి రిజిస్ట్రిలు, అకౌంటు పుస్తకాలు తనిఖీ చేయడానికి ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు స్థాని కాధికారులకు వారెంటు జారీ చేయవచ్చు.

పాటు సమాలోచనలు జరిపారు.

ఆతర్వాత బుటుట వేదియున్న ప్రజల సుద్దేశించి ప్రసంగిస్తూ ఆచార్య వినోబాభావేవంటి మహాత్ముని కలిగియుండడం భారతదేశ సుకృతమనీ, ఆచార్యభావే ప్రబోధిస్తున్న సర్వోదయ, గ్రామస్వరాజ్యం సిద్ధాంతాలను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం తనవంతు సహాయం చేస్తుందనీ రాష్ట్రపతి చెప్పారు.

విదేశాల్లోని సైనిక స్థావరాలు తమంతటవే రద్దు కాగలవని బ్రిటన్ అభిప్రాయం

లండన్, ఏప్రిల్ 6

నిరాయుధీకరణ కొనసాగే సందర్భంలో, ఒకదశలో ఆయా దేశాలకు విదేశాల్లో గల సైనిక స్థావరాలు తమంతట అవే రద్దయి పోతాయని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తుందని విదేశాంగశాఖమంత్రి జాన్ ప్రోఫుమో నేడు కామన్స్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం తెలిపాడు.

కృపలానీ దంపతుల అమెరికా పయనం

లండన్, ఏప్రిల్ 6

భారత ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ అమెరికాలో ఆరువారాలపాటు ఉండి రావడానికి వెళ్తూ, నేడు లండన్ చేరుకున్నారు.

ఆయన లండన్‌లో ఒక వారం ఉంటారు. ఆయన భార్య, కాంగ్రెస్ మాజీ కార్యదర్శి అయిన సుచేతా కృపలానీ ఇప్పటికే కొద్దిరోజులనుండి లండన్‌లో ఉన్నారు.

లండన్ నుండి వీరిద్దరూ గలసి పన్నెండవ తేదీన న్యూయార్క్‌కి బయలుదేరుతారు.

హరిజన పిల్లల ఘోర హత్య

పుంతార్ (హిమాచలప్రదేశ్), ఏప్రిల్ 6

ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో వున్న కిమ్‌ఘర్ గ్రామంలో ఒక హరిజన కుటుంబంలోని ముగ్గురు పిల్లలను ఎవరో దారుణంగా హత్యచేశారు.

తల్లి పొలాల్లో పనిచేసుకోవానికి వెళ్లి వుండగా హంతకుడు యింట్లో దూరి ముగ్గురు పసిపాపలను గొడ్డలితో వరికి చెంపదు అప్పుడింట్లో పెద్దవాళ్ళెవ్వరూలేరు. పిల్లలంతా మూడు సంవత్సరాల లోపు పసిపిందులు.

నింగ్మన్‌రీ ఎన్నికకు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రదర్శనం

సియోల్, ఏప్రిల్ 6

దక్షిణకొరియా అధ్యక్షుడుగా తిరిగి ఎన్నిక కావానికి సింగ్మన్‌రీ అనుసరించిన పద్ధతులనూ, జరిపించిన పోలీసు కాల్పులనూ ఖండిస్తూ సియోల్‌లో 150 మంది విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు ఒక ప్రదర్శనం జరిపారు. దీనిని చెదరగొట్టడానికి వచ్చిన పోలీసులకూ, వీరికీ సంఘర్షణలు జరిగాయి. కొంతమంది ప్రదర్శకులతోపాటు ఇరవైమంది పోలీసులుకూడా గాయపడ్డారు

రష్యానుండి మనకు నూనె సరఫరా

ఒప్పందిక కోసం రాయబారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

సోవియట్ యూనియన్ భారతదేశానికి పెట్రోలియమ్ సరఫరాలను కరఫరా చేసే విషయమై ప్రభుత్వ అధ్వర్యానగల ఇండియన్ ఆయిల్ కంపెనీకి సోవియట్ ప్రభుత్వానికీ మధ్య రాయబారాలు సాగుతున్నట్లుని నేడు లోక్‌సభలో గనులు, సూక్ష్మ శాఖామంత్రి శ్రీ కె. డి. మాళవీయా తెలియజేశారు

సోవియట్ చమురును భారతదేశానికి దిగుమతి చేసుకోవడానికి ఉభయ దేశాల ప్రభుత్వాల మధ్య ప్రత్యేక ఒడంబడిక ఏదైనా జరుగుతున్నదా అని శ్రీ పి కి. బూకా అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ మాళవీయా పైవిధంగా చెప్పారు. ఈ రాయబారాలు జయప్రదంగా పూర్తిచేయడంపై ఆ ఒడంబడిక విషయాలు ఆధారపడి వుంటాయనికూడా శ్రీ మాళవీయా అన్నారు.

గ్రీక్ ప్రభుత్వ కథనం

గ్రీస్ - ఆల్బేనియా సరిహద్దులో పహరాయిస్తున్న సందర్భంలో ఆకస్మికంగా కాల్పులు జరిపిన ఆల్బేనియా సైనికుడు తమ "సైనికదళం ఆల్బేనియా భూభాగంలోకి దాటిందనీ," అందులో ఒక సైనికుడు కనిపించడంలేదనీ గ్రీకు ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ గతరాత్రి ప్రకటించింది.

"ఇరుపక్షాల ప్రతినిధులు సమావేశం కావాలని కోరాం" అని ఆ ప్రకటనలో వుంది

ఇక్కడకు అందిన తాజావార్తలను బట్టి ఆ చనిపోయిన సైనికుడు ఆ దళం నాయకుడుకాదనీ, అతని హోదా కొంటెఅనీ, అతని భౌతికకాయాన్ని ఆల్బేనియా నుండి తీసుకు పోయారనీ తెలుస్తోంది.

దేశంలో ఆరోగ్య పరిస్థితుల పరిశీలన

సర్వే జరపడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

దేశవ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితులను గూర్చి భారతప్రభుత్వం సర్వే జరుపనిర్ణయించిందని కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కిర్మార్కర్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆరోగ్యశాఖ పద్దులపై సభలో నేడు అయిదు గంటలపాటు చర్చ జరిపారు చర్చకు మంత్రి సమాధాన మిస్తూ పై విధంగా చెప్పారు.

మొట్టమొదట ఈ సర్వే కొంత నియమిత జనాభాకు మాత్రమే పరిమితం అవుతుందని కూడా మంత్రి తెలిపారు తర్వాత ఆది రాజధానినగరంలోనూ, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో రాష్ట్రాలలోనూ సాగుతుందన్నారు

ఆయన ఇంకా యిలా అన్నారు: "ఆరోగ్య పరిస్థితులనుగూర్చి దేశవ్యాప్తంగా సర్వే చేయడంవల్ల దేశంలోగల వ్యాధులమీద ఒక స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలమీద తెలుసుకోవడానికి వీలుపడుతుంది "

సభ్యులు ప్రతిపక్షాల కోరతీర్మానాలను తిరస్కరించిన తరువాత పద్దును ఆమోదించారు.

నీటిసరఫరా పథకాలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా పథకాలను త్వరితగతిని అమలుజరపాలని చాలమంది సభ్యులు కోరారు.

పైపుల కొరత

దీనిపై మంత్రి మాట్లాడుతూ ఈవిషయంలో ఏమో కొంత అసంతృప్తి జరిగిన, సరుకస్థితిదృష్ట్యా చూస్తే తగినంత అభివృద్ధి సాధించామన్నదే కాకు అనుమానం లేదన్నారు. ఈ విషయంలో ఏమో కొంత అసంతృప్తి జరిగిన, సరుకస్థితిదృష్ట్యా చూస్తే తగినంత అభివృద్ధి సాధించామన్నదే కాకు అనుమానం లేదన్నారు. ఈ విషయంలో ఏమో కొంత అసంతృప్తి జరిగిన, సరుకస్థితిదృష్ట్యా చూస్తే తగినంత అభివృద్ధి సాధించామన్నదే కాకు అనుమానం లేదన్నారు.

ఇజ్ర

రేడియో

శనివారం, ఏప్రిల్ 9

విజయవాడ

(857.1 మీ., 350 కిలోహెర్ట్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, ప్రసార వివరాలు, వార్తలు సంగీతము, 6-40 భక్తిరంజని వినిపిస్తుంది, 7-0 తెలుగు వార్తలు, 7-15 ఎస్. కె. పాడిన, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆంధ్ర వార్తలు; 8-15 హిందీ వార్తలు, సుధార్యాన్నము 12-30 కార్మికులకు (హైదరాబాద్ 8), 1-0 వనితావాణి, 1-30 వాద్య సంగీతం, 1-50 తెలుగు వార్తలు, 2-0 పిల్లలకు సంగీతశిక్షణ- చిలుక పలుకులు, 2-30 బొమ్మరిల్లు- పిల్లల కార్యక్రమం, సాయంత్రం 6-0 స్థానిక ప్రసారములు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు; 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు; 7-30 ప్రస్తుత విశేషం- వార్తాసమీక్ష, 7-40 ఫిల్మీ సంగీతము; 8-0 ఎస్. కె. పాడిన, 8-30 దేడియో న్యూస్ రీల్ (హైదరాబాద్ 8); 8-40 లలిత సంగీతం; 9-0 ఆంధ్ర వార్తలు, 9-15 పుడమిబిట్ట - నాటిక రచన బండా కనకలింగేశ్వరరావు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (హైదరాబాద్ 8), 11-0 సుప్రభాతం

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (740 కిలోహెర్ట్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు వార్తలు, 7-15 విజ్ఞానవాహిని, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆంధ్ర వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 బాలానందం- పిల్లల కార్యక్రమం; సుధార్యాన్నం 12-30 కార్మికులకు; 1-0 వనితావాణి (హైదరాబాద్ 8), 1-30 ఇది సీత, ఎ అనసూయా దేవి గార్ల సంగీత, 1-50 తెలుగు వార్తలు; 2-0 వయొలిన్ నిలయవిద్వాంసుడు; 2-15 ఊ. వా.; 2-20 పిల్లలకు (విదేశీ), సాయంత్రం 6-0 స్థానిక ప్రసారములు; 6-5 ప్రాం. వా., 6-15 'ఎవరి జాణ' సాంఘిక్యయ్య సంసార మూతలు పెళ్లి రూపాలు, 7-0 తెలుగు వార్తలు, 7-15 భూమిపై 7-30 ప్రసంగం (ఇంగ్లీషు), 7-40 ప్రసంగము (ఉర్దూ), 7-50 ప్రకటనలు ఉత్తరాలకు జవాబులు, 8-15 వి. వి. క్రాంతికర్, 8-30 దేడియో న్యూస్ రీల్ (హైదరాబాద్ 8), 8-40 విశాఖ సుగీతం, 8-45 వార్తా సమీక్ష, 9-0 ఆంధ్ర వార్తలు, 9-15 ఊ. వా., 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (హైదరాబాద్ 8), 11-0 సుప్రభాతం

వ్యాపార వార్తలు

విజయవాడ, ఏప్రిల్ 7

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి	పాసుకు	182 4 0
	మాసా	182 0 0
	నవరత్నం	88 0 0
మెండి	109 తులములకు	218 0 0
	తులము	2 4 0

భాస్వతి ధరలు

24 మెండుకు		26 29 0 0
కలకత్తాకు		27 0 0
12 మెండుకు		26 4 0
ఆభరణాలకు		25 8 0
తులము		25 8 0

బియ్యం ధరలు

24 మెండుకు		68 0 0
కలకత్తాకు		68 0 0
12 మెండుకు		61 0 0
ఆభరణాలకు		58 0 0
తులము		58 0 0

ఆవరాల ధరలు

మిరపతూము 240 బొగా		46 0 0
కంకులు	38/-	45 0 0
పల్లి పెసలు (మూ గానీ) (నీలాలు)		45/-
కర్ర పెసలు 280 (బుషగ)		44 0 0
కర్ర పెసలు (పొట్టివి)	48/-	46 0 0
పెసరలు (పొడకారి)		43 0 0
పెసరలు (పంజాబు)		36 4 0
ధనియాలు 25కేంద్రాలు		42 0 0
తువరలు	38/-	41 8 0
ఆముదాలు		46 0 0
పంచదార (కృయ్యాగార)		118 0 0
బొబ్బిలి మేడ్		39 12 0
కొబ్బరి (మేలు)	6-0-0	7 0 0
బెల్లం "	5-0-0	6 14 0
మిర్చి "	22 0 0	24 0 0
నీరుల్లి		1 5 0
పెసలు (మం)	7-0-0	11 8 0
పుట్నాలు "		22 8 0
వేరుశనగపప్పు 177 బొగా		
ఖద్దుగుడ్డ కేజీ		74 0 0
రోజాడి		75 8 0
మోకా మూటలు		20 4 0
15 160 కొనులు		24 8 0
కొబ్బరికాయలు 1000		172 0 0
పంచులు 100		108 4 0
" ఫార్వర్డ్		101 0 0
తవుడు		12 0 0
"		14 0 0

జీవితోపయుక్తమైన విద్యా విధానాన్ని ప్రభుత్వం చేపట్టాలి

— శ్రీ పి. శ్రీరామమూర్తి

శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ పి శ్రీరామమూర్తిగారు మార్చి 12 వ తేదినుండి 19 వరకు హైదరాబాద్‌లోని ఎవిన స్కెండరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల శిక్షణా శిబిరంలో నూతన విద్యా ప్రణాళికపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించటంలో విద్యాశిక్షణాధికారులూ, ఉపాధ్యాయులూ — అత్యంత శ్రద్ధతో చూపిన ఆసక్తిపట్ల ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ క్రింది ప్రకటన విడుదల చేశారు.

ఈ శిక్షణా శిబిరంలో విద్యాధికారులు, ఉపాధ్యాయులు — అందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడానికి ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన శిక్షణ ఒక ఎత్తు అయితే, ఈ శిబిరంలో ఇచ్చిన శిక్షణ మరొక ఎత్తు. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తి చూపారు. ఎన్నో సందేహాలు వ్యక్తం చేశారు. ఎన్నో సలహాలు ఇచ్చారు. ఎన్నో సూచనలు చేశారు. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు ఇచ్చిన సలహాలు, సూచనలు, అభిప్రాయాలు, సందేహాలు అన్నీ కలిపి ఒక నివేదికగా తయారు చేసి ప్రభుత్వానికి పంపుతాము

'అదనపు కరువుభత్యం మివ్వకపోతే జీతాలు స్వీకరించం'

సింగరేణి బొగ్గుగని కార్మికుల నిర్ణయం

కొత్తగూడెం, ఏప్రిల్ 4

1960 ఏప్రిల్ మొదటి వారపు జీతంలో అదనపు కరువుభత్యం లెక్కించని యెడల ఏప్రిల్ 9 వ తేదీన బొగ్గు గని కార్మికులందరూ జీతాలు నిరాకరించి, మేనేజిమెంటు వైఖరిపట్ల అసమ్మతి తెలుపాలని, ఇల్లెందు, బెల్లంపల్లి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమితి తీర్మానించింది.

ఈ సమావేశం నిన్న శ్రీ టి వి విరర్ రావుగారి అధ్యక్షతిలో జరిగింది.

జీవన వ్యయసూచికలో మొదటి స్థానంలో ఉన్న బొగ్గుగని కార్మికులకు 1960 ఫిబ్రవరి నెలకు ఇవ్వవలసిన అదనపు కరువుభత్యం ఇవ్వకుండా మేనేజిమెంటు కాలయాపన చేస్తూ వస్తున్నదని సమావేశం అభిప్రాయపడింది.

ఈ అదనపు కరువు భత్యం ముసాయిదాలో పొందుపరచిన పద్ధతి ప్రకారం లెక్కించి చెల్లించాలని యూనియన్ కోరింది. 1960 మార్చి 31 వ తేదీతోగాని కరువు భత్యం 1948 నుండి కార్మికులకిస్తూ వచ్చిన బోనస్ లెక్కించి చెల్లించాలని యూనియన్ కోరింది. కాని

ఆరబ్ రిపబ్లిక్-భారతదేశాల తటస్థ విదేశాంగ విధానం

స్వాతంత్ర్యపోరాట ఫలితమేనని నాజర్

మద్రాసు, ఏప్రిల్ 6

భారత, ఆరబ్ రిపబ్లిక్ దేశాలు రెండూ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం మూలాన, స్వాతంత్ర్యసిద్ధించిన తరువాత అని యద్ధ కూటాలకు ఎప్పుడూ వుండి క్రియాత్మక తటస్థ విధానాన్ని అనుసరించడమే అవసరాన్ని గుర్తించాయి" అని ఐక్యఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ఉద్ఘాటించారు

నిన్న గౌరవార్థం మద్రాసు గవర్నర్ రాష్ట్రపతి భవన్‌కి వీధి వేదుగా రాజ్‌భవన్‌లో యిచ్చిన విందులో ప్రసంగిస్తూ ఆన్యన్న అన్నారు. నాజర్ ఇంకా ఇలా అన్నారు.

"అంతర్జాతీయ వివాదాలు మన దేశాలలోనే ఉత్పన్నం కావాలనే దృఢసంకల్పంతో మనమంతా ఉండడంలో ఆశ్చర్యంలేదు. ఈ తటస్థ విధానమే మన సైనిక శక్తికి, స్నేహానికి మూలాధారం"

విందుకు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, యితర మంత్రులూ, శాసనసభ స్పీకర్, కాసనమండలి ఛైర్మన్ తదితరులూ, హైకోర్టు న్యాయమూర్తులూ, ఆంధ్రప్రదేశ్ కాసనసభ అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు, మద్రాసులో వివిధ రాజధాని దౌత్య ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీ నాజర్ తమ ప్రసంగంలో భారతి ఆరబ్ దేశాల మధ్య అనాదిగా వస్తూ వుంటున్న సంబంధాలను వివరిస్తూ ఇలా అన్నారు

"ఈ సంబంధాలు ప్రపంచ శాంతి భద్రతలకు ఫలించాలి కొన్నాళ్ళు తెగి పోయాయి ఉభయుల స్వాతంత్ర్యాలు పూర్తి తరువాత గత్యంతర మన అనివార్యత పెంపొందుకొంది. భారత ఆరబ్ దేశాలలో కొనసాగిస్తున్న సైనిక శక్తి మీద మన స్నేహం మీదా ప్రపంచ శాంతి ఆధారపడి వుంది ఈ స్నేహాభావం మన దేశాల మధ్యనే కాక ప్రపంచ చరిత్రలో కూడా ఉంది ఉభయ దేశాల చిత్రాంగ్యా లోనూ మనం ఒకే స్థానాన్ని ఆక్రమించాయి ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సమస్యలు ఒకే రకమైనవి. ఈ రెండు దేశాలూ ఒకే లక్ష్యాలకోసం పోరాడాయి. ఈ రెండు దేశాలూ ఒకే రకమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు దేశాలూ ఒకే రకమైన లక్ష్యాలకోసం కృషి చేస్తున్నాయి. ఈ రెండు దేశాలూ ఒకే రకమైన ఆదర్శాలకోసం పోరాడుతున్నాయి. ఈ రెండు దేశాలూ ఒకే రకమైన ఆశయ